


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 76 | సోమవారం 16 - 03 -2026 | పేజీలు : 12 | వెల-3


## సినిమా అంటే నాకు ప్రాణం...



# తీరు మారదా!



హోటళ్లు, రెస్టారెంట్లలో నిల్వ ఆహార పదార్థాలు

కిచెన్‌లలో అపరిశుభ్ర వాతావరణం

ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీల్లో బట్టబయలు

ఐదు ఆహార పదార్థాలు, 14 సామాగ్రి నమూనాలు సేకరణ



# గ్యాస్ సిలిండర్ కోసం పడిగాపులు

ఎల్పీజీ గ్యాస్ సిలిండర్‌కు డిమాండ్

బుకింగ్ చేసిన 3 నుంచి 6 రోజులకు డెలివరీ

బెంబేలెత్తుతున్న జిల్లాలో గృహిణులు



# నామినేటెడ్‌పై ఆశలు..

పరాభవనామ ఉగాది తెలుగు తమ్ముళ్లకు కలిసొచ్చేనా ? డజనుకు పైనే కీలక నేతలు ఎదురుచూపులు

ఉగాది నాటికి నామినేటెడ్ పదవుల భర్తీ చేస్తానని సీఎం చంద్రబాబు ఇటీవల చేసిన ప్రకటనతో జిల్లాలోని సీనియర్ నేతల్లో ఆశలు చిగురించాయి. సంక్రాంతికి నామినేటెడ్ పదవులు అందుతాయని గంపెడాశతో ఎదురు చూశారు.తీరా అది జరగలేదు. ఇప్పుడు కూడా కొత్త సంవత్సరాది పరాభవనామ సంవత్సరం అయినా తమ అనుభవానికి తగిన గుర్తింపు ఇస్తారా? అంటూ ఎదురు చూస్తున్నారు ఈ ఉగాది తెలుగు తమ్ముళ్లకు జోష్ నింపుతుందో? నిరుత్సాహాన్ని ప్రోది చేస్తుందోనన్న సర్వత్రా ఆసక్తి, ఉత్కంఠ రేగుతోంది.



## అమరావతిలో రేపు అమరజీవి విగ్రహాన్ని ఆవిష్కరించనున్న సీఎం చంద్రబాబు

అమరావతి, విజయవాడ నగరాల్లో రెండు కీలక కార్యక్రమాల్లో పాల్గొంటారు. తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని అమరావతిలో ఏర్పాటు చేసిన భారీ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. అనంతరం, పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా విజయవాడలో ప్రభుత్వం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులో పాల్గొంటారు.వివరాల్లోకి వెళితే, సోమవారం ఉదయం 11:15 గంటలకు అమరావతిలోని శాఖమూరు పార్కు వద్ద ఏర్పాటు చేసిన 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరిస్తారు. తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ పొట్టి శ్రీరాములు 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన విషయం తెలిసిందే.

ఆయన త్యాగానికి ప్రతీకగా 58 అడుగుల ఎత్తుతో ఈ విగ్రహాన్ని తీర్చిదిద్దారు. రూ.150 కోట్ల అంచనా వ్యయంతో 6.80 ఎకరాల విస్తీర్ణంలో తలపెట్టిన పొట్టి శ్రీరాములు స్మృతివనం ప్రాజెక్టులో భాగంగా మొదటి దశ పనులు పూర్తయ్యాయి.

## డ్రగ్స్ ఎఫెక్ట్: ఎంపీ పుట్టా మహేశ్ కు టీడీపీ షోకాజ్ నోటీసు



తెలుగుదేశం పార్టీకి చెందిన ఏలూరు పార్లమెంటు సభ్యుడు పుట్టా మహేశ్ పై పార్టీ అధిష్ఠానం క్రమశిక్షణా చర్యలకు ఉపక్రమించింది. హైదరాబాద్ శివార్లలోని మొయినాబాద్ ఫాంహౌస్‌లో జరిగిన పార్టీలో ఆయన మత్తుపదార్థాలు తీసుకున్నారన్న అంశం నేపథ్యంలో, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది. ఈ వ్యవహారంపై ఐదు రోజుల్లోగా లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని స్పష్టం చేస్తూ షోకాజ్ నోటీసు జారీ చేసింది.ఈ మేరకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదివారం పుట్టా మహేశ్ కు అధికారికంగా నోటీసు పంపారు. మార్చి 14వ తేదీన మోయినాబాద్

## కాన్షీరామ్‌కు 'భారతరత్న' ఇవ్వండి...

### ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ లేఖ




కాన్షీరామ్ జయంతిని పురస్కరించుకుని, ఆయన సేవలను స్మరించుకుంటూ ఈ విజ్ఞప్తి చేస్తున్నట్టు రాహుల్ తన లేఖలో పేర్కొన్నారు.

భారత రాజకీయాల స్వరూపాన్నే కాన్షీరామ్ మార్చారని రాహుల్ కొనియాడారు. తన ఉద్యమాల ద్వారా బహుజనుల్లో, పేదల్లో రాజకీయ చైతన్యం నింపారని తెలిపారు. వారి ఓటు, గళం, ప్రాతినిధ్యం ఎంతో ముఖ్యమని గుర్తుచేశారని, ఈ దేశం అందరిదీ అని చాటిచెప్పారని వివరించారు. ఆయన కృషి వల్లే ఎందరో అణగారిన వర్గాల ప్రజలు రాజకీయాలను న్యాయం, సమానత్వం సాధించే మార్గంగా చూడటం ప్రారంభించారని పేర్కొన్నారు.

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) వ్యవస్థాపకుడు, బహుజన నేత కాన్షీరామ్‌కు మరణానంతరం భారతరత్న పురస్కారం ప్రదానం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన ప్రధానికి ఓ లేఖ రాశారు.

## డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం...

### కాంగ్రెస్ సవాల్ స్వీకరించిన కేటీఆర్



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాను డ్రగ్స్ టెస్టుకు సిద్ధంగా ఉన్నానని ఆదివారం ప్రకటించారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో కాంగ్రెస్ నేతలు విసిరిన సవాల్‌ను ఆయన స్వీకరించారు. డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు."ఏ టెస్టుకైనా నేను సిద్ధమని ఇప్పటికే చాలాసార్లు చెప్పాను. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ పరీక్ష చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను స్వాగతిస్తున్నాను.

# నామినేటెడ్‌పై ఆశలు..

ప్రతి ఎన్నికల్లో పార్టీ జెండా మోసి పలుమార్లు అధికారంలోకి తీసుకువచ్చాం.. మమ్మల్ని కూడా పట్టించుకోడంటూ తెలుగుదేశంలో సీనియర్లు బయ టకు చెప్పుకోలేక తీవ్ర నైరాశ్యంలో కొట్టుమిట్టాడుతు న్నారు. ఏదో ఒక నామినేటెడ్ పదవి వస్తుందని ఆశిం చారు. తీరా రెండోఏడు పూర్తవుతున్నా ఇంకా పదవుల పందెరంలో వారికి తగిన గుర్తింపు లభించకపోవడం తో తీవ్ర నిరాశలో ఉన్నారు. టీడీపీలో ఏమి జరుగు తుందో? మాకు గుర్తింపు ఎప్పుడు అంటూ మదన పడే నాయకుల జాబితా పెరిగిపోతోంది. ప్రత్యక్షంగా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలు ఎలానో లేనే లేవు. కనీసం నామినేటెడ్‌తో సరిపెట్టుకుం దామని ఆశించిన సీనియర్లకు నిరాశే మిగులుతోంది. మిగిలిన మూడేళ్ల కాలంలోనైనా మాకు సేవ చేసే అవకాశం కల్పించా లంటూ వారు కోరుకుంటున్నారు.

**ఆ మూడు మినహా.. నాలుగింటిలోనే ఆశలు** జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోను ఏలూరు, ఉంగుటూరు, దెందులూరు నియోజకవర్గాల నుంచి చెప్పుకోదగ్గ నామినేటెడ్ పదవులను టీడీపీ నేతలకు కట్టబెట్టారు. ప్రధానంగా చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల్లోను ఎక్కువమంది పదవులను ఆశిస్తు న్నారు. లింగపాలెం నుంచి మాజీ జడ్పీటీసీ గుత్తా సత్యసాయి వరప్రసాద్ (పెదబాబు) చింతలపూడి ఏఎంసీ పదవిని ఆశించి భంగపడ్డారు. వేరే పదవి ఇస్తానని హామీ ఇచ్చినట్టు సమాచారం. జంగారెడ్డి గూడెం మండలం నుంచి చింతలపూడి నియోజకవర్గ మాజీ కన్వీనర్ మండవ లక్ష్మణరావు, మైనార్టీ నాయకులు షేక్ ముస్తఫా, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్‌చంద్ర శేషు, తెలుగు యువత మాజీ అధ్యక్షుడు పెనుమర్తి రామ్‌కుమార్, మాజీ సొసైటీ అధ్యక్షుడు పరిమి సత్యనారాయణ (సత్తిపండు), జిల్లా తెలుగు రైతు మాజీ అధ్యక్షుడు అబ్బిన దత్తాత్రేయలు ఆశిస్తున్నారు. మహిళా నేతలు పగడం సౌభాగ్యవతి గుళ్లపూడి శ్రీదేవి ఆశిస్తున్నారు. పోలవరం నియోజకవర్గంలో సొసైటీలపరంగా టీడీపీ, జనసేనలు మంచి గుర్తింపు ఇచ్చారు. కొయ్యలగూడెం నుంచి తెలుగు మహిళా అధ్యక్షురాలిగా రెండుసార్లు పనిచేసిన గంగిరెడ్ల మేఘలాదేవి నామినేటేడ్ పదవిని ఆశిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో మంచి పదవి వస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నారు. నూజివీడులో మాజీ ఎమ్మెల్యే ముదరబోయిన వెంకటేశ్వరరావు చాలాకాలం నుంచి చంద్రబాబునే నమ్ముకున్నారు. కైకలూరు నియోజకవర్గంలో కలిదిండి ఏఎంసీ పాలకవర్గం ప్రకటన పెండింగ్‌లోనే ఉంది. పోకల జోగిరాజు చైర్మన్ పదవిని ఆశిస్తున్నారు. కైకలూరులోని శ్యామలాంబ ఆలయం, రామలింగేశ్వరస్వామి, మీసాల వెంకటేశ్వరస్వామి ఆలయ ట్రస్టుబోర్డుల నియామకం జరగలేదు. దీని కోసం ఎదురు చూస్తున్నారు.

**ఎవరి కోటాలో వస్తాయో ?** ప్రధానంగా జిల్లాస్థాయిలో పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్, పోలవరం డెవలప్‌మెంట్ బోర్డు తదితర పోస్టులు భర్తీ జరగాల్సి ఉంది. అయితే సీనియర్లకు నామినేటేడ్ పోస్టులు ఇవ్వాలన్న చంద్రబాబు దృష్టిలో ఉన్నవారికే న్యాయం జరుగుతుంది. యూత్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ భావిస్తున్నారు. దీంతో ఎవర్ని ప్రసన్నం చేసుకోవాలో అర్థంకాని డైలమాలో సీనియర్‌లు, యువ నేతలున్నారు. మేము కష్టపడ్డాం.. పదవులు కావాలంటూ నేతలు అంటున్నారు. మాకు గుర్తింపు ఇప్పుడు ఇవ్వకపోతే.. ఇకముందు రాదన్న యోచనలో సీనియర్లు కొట్టుమిట్టాడుతున్నారు.

# తీరు మారదా!

నగరంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లు, ఫుడ్ స్టాల్స్‌లో అనారోగ్యకర పరిస్థితులు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. కొన్నిచోట్ల రోజుల తరబడి నిల్వ చేసిన ఆహార పదార్థాలను విక్రయిస్తుంటే, మరికొన్నిచోట్ల అత్యంత దారుణమైన వాతావరణంలో ఆహార పదార్థాలను తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుతున్నారు. తాజాగా ఆదివారం ఆహార భద్రత, ప్రమాణాలశాఖ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో మరోసారి బహిర్గతం అయ్యింది. జిల్లా అసిస్టెంట్ ఫుడ్‌కంట్రోలర్ ఎస్కే చక్రవర్తి నేతృత్వంలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు జీవీ అప్పారావు, ఆనంద్, శ్రీను, సతీశ్‌కుమార్ ఆదివారం రామ్‌నగర్ ప్రాంతంలోని న్యూ ఫుడ్ మాయ, శీనుబాబు కోడి పులావ్ బిర్యానీ, సాయి దుర్గా ఫాస్ట్ ఫుడ్స్, స్పైసీ బిర్యానీ హౌస్, బాంబే రెస్టారెంట్‌లలో తనిఖీలు చేశారు. కిచెన్‌లలో అపరిశుభ్ర, అనారోగ్యకరమైన వాతావరణం ఉన్నట్టు గుర్తించారు. సిబ్బంది గ్లౌజులు వినియోగించకపోవడంతోపాటు రక్త మరకలు ఉండడం, దుర్వాసన వస్తుండంతో ఆయా హోటళ్లు, రెస్టారెంట్లకు నోటీసులు జారీ చేశారు. తయారు చేసిన ఆహార పదార్థాల నమూనాలు ఐదు, తయారీకి వినియోగించిన సామగ్రి నమూనాలు 14 సేకరించి పరీక్షల నిమిత్తం పంపించారు. ఆహార పదార్థాల నమూనాల్లో చికెన్ బిర్యానీ, కోడి పులావ్, చికెన్ ఫ్రైడ్ రైస్, చికెన్ ఫ్రై, చికెన్ టిక్కా ఉన్నాయి. ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఎస్కే చక్రవర్తి మాట్లాడుతూ, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించామన్నారు. సేకరించిన నమూనాలను పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపుతున్నామని, 'అన్‌సేఫ్' అని ఫలితాలు వస్తే.. సంబంధిత నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.

## డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం...

మనమే ఉదాహరణగా నిలుద్దాం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ డ్రగ్స్ టెస్టుకు రావాలని టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. శనివారం రాత్రి మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌస్‌పై పోలీసులు దాడి చేయగా, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సహా ఆరుగురు డ్రగ్స్ తీసుకున్నట్లు తేలిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పరిణామాలపై స్పందించిన కేటీఆర్.. డ్రగ్స్ కేసును అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం నీచ రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. ప్రతీ డ్రగ్స్ కేసులోకి అనవసరంగా తన పేరును లాగితే చట్టపరమైన నోటీసులతో స్పందించాల్సి ఉంటుందని హెచ్చరించారు. హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌పై శనివారం రాత్రి ఈగిల్ బృందం దాడి చేయగా, టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో పాటు మొత్తం ఆరుగురికి డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. పట్టుబడిన వారిని ఈగిల్ బృందం మొయినాబాద్ పోలీసులకు అప్పగించింది.

## కాన్షీరామ్‌కు 'భారతరత్న' ఇవ్వండి...

ప్రతి భారతీయుడికి రాజ్యాంగం సమానత్వం, గౌరవం, భాగస్వామ్యం కల్పించిందని, ఆ హామీలను సమాజంలో అట్టడుగున ఉన్నవారికి అందించేందుకు కాన్షీరామ్ తన జీవితాన్ని అంకితం చేశారని రాహుల్ గుర్తుచేశారు. ఇటీవల లక్నోలో జరిగిన 'సామాజిక్ పరివర్తన్ దివస్' కార్యక్రమంలోనూ ఈ డిమాండ్‌కు బలమైన మద్దతు లభించిందని ప్రధానికి రాసిన లేఖలో ప్రస్తావించారు. 2027లో యూపీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, కాంగ్రెస్ ఈ అంశాన్ని లేవనెత్తడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

# సినిమా అంటే నాకు ప్రాణం..

"నాకు తెలిసిన, నేను చూసిన హీరో ఒక్కరే.. అది అన్నయ్య చిరంజీవి గారే" అంటూ జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. తన అన్నయ్యే తనకు స్ఫూర్తి అని పునరుద్ఘాటించారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్ర గ్లింప్స్‌ను చూసి అభినందిస్తూ చిరంజీవి, రామ్ చరణ్ చేసిన ట్వీట్లకు ఆయన మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లోని యూసఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో అంగరంగ వైభవంగా జరిగిన చిత్ర ప్రీ-రిలీజ్ వేడుకలో పవన్ ప్రసంగించారు. "ఉస్తాద్ భగత్ సింగ్' ప్రీ రిలీజ్ వేడుకకు వచ్చిన, నా గుండెల్లో స్థానం ఉన్న మీ అందరికీ, టీవీలో ఈ కార్యక్రమాన్ని చూస్తున్న తెలుగు ప్రజలందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు. ఈ వేడుకకు మీ ఆశీస్సులు అందించడానికి వచ్చినందుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఇందాక సుమా గారు మాట్లాడుతూ నన్ను గతకాలం నాటి హీరో అన్నట్టు మాట్లాడారు. ఈ మధ్యనే 'ఓజీ' వచ్చిందనే విషయాన్ని మీరు మర్చిపోయినట్టున్నారు. నేను రెగ్యులర్‌గా సినిమాలు చేయకపోవడం వల్ల నన్ను ఇలా వెనక్కి నెట్టడం భావ్యం కాదని బల్లగుద్ది మరీ చెబుతున్నాను. సరదాగా అంటున్నాను కానీ, సినిమా అంటే నాకు ప్రాణం. నాకు అన్నం పెట్టింది సినిమా. ఈ రోజు ప్రజలకు సేవ చేసే గుర్తింపును ఇచ్చింది కూడా సినిమానే. అందుకే సినిమాను వదల్లేను. నా నిర్మాతలు, దర్శకులు, రచయితలు బాగుండాలని కోరుకుంటాను. సినిమా కలెక్షన్ల గురించి నేను ఎప్పుడూ పట్టించుకోలేదు. నేను తెలుగు సినిమా, తమిళ సినిమా అని చూడను, భారతీయ చిత్ర పరిశ్రమగానే భావిస్తాను. నా హీరో అంటే ఒకే ఒక్కరు... మెగాస్టార్ చిరంజీవి గారు. అలాంటి అన్నయ్య, ఈ రోజు 'ఉస్తాద్ భగత్ సింగ్' ట్రైలర్ చూసి ట్వీట్ చేసినందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అలాగే రామ్ చరణ్, 'పెద్ది' దర్శకులు బుచ్చిబాబు గారికి కూడా ధన్యవాదాలు. ఒక సినిమాను మొదలుపెట్టేటప్పుడు అద్భుతంగా రావాలనే అందరం కోరుకుంటాం. కానీ ఆ తర్వాత ఎన్నో అడ్డంకులు, ఒడిదొడుకులు ఎదురవుతాయి. వాటన్నింటినీ దాటుకుని విజయం సాధించడం చాలా కష్టం. నేను ఒకసారి దర్శకుడిని నమ్మితే, గుడ్డిగా నమ్మేస్తాను. ఏం చేయమంటే అది చేస్తాను. హరీశ్ శంకర్ మొదట ఒక కథ చెప్పారు, కానీ అది ముందుకు వెళ్లలేదు. ఆ తర్వాత కథ మారింది, మధ్యలో కొవిడ్ వచ్చింది, నేను రాజకీయాల్లోకి వెళ్లాను. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక, నా విధులకు ఇబ్బంది కలగకుండా పక్కా ప్రణాళికతో ఈ సినిమా చేశాం. రాత్రింబవళ్లు కూర్చుని కేవలం 40-45 రోజుల్లోనే మేజర్ పార్ట్ షూటింగ్ పూర్తి చేశాను. నిజంగా పక్కా ప్లానింగ్ ఉంటే, రాజకీయ బాధ్యతలు నిర్వర్తిస్తూనే సినిమాలు చేయొచ్చని ఈ సినిమా నాకు భరోసా ఇచ్చింది. ఆ ఘనత దర్శకుడు హరీష్ శంకర్‌దే. ఒక నిర్మాణ సంస్థకు వరుసగా విజయాలు రావడం కాకతాళీయం కాదు. మైత్రీ మూవీ మేకర్స్ వారు తీస్తున్న 'పుష్ప', 'జనతా గ్యారేజ్' వంటి చిత్రాల విజయాల వెనుక వారి కృషి ఎంతో ఉంది. అలాంటి సంస్థలో పనిచేసే అవకాశం వచ్చినందుకు వారికి నా ధన్యవాదాలు. ఈ సినిమా ఇంత బాగా రావడానికి కారణం మీలో ఒకడు దర్శకుడు అయితే ఎలా ఉంటుందో, అలా ఉండే హరీశ్ శంకర్. తెలంగాణ నేల నుంచి వచ్చిన ఈ దర్శకుడికి హద్దుల్లేవు. 'గబ్బర్ సింగ్' సమయంలో నాకు హార్స్ రైడింగ్ రాకపోయినా, గుజరాత్‌లో గుర్రం మీద నన్ను నడిపించాడు. ఒక నటుడి నుంచి అత్యుత్తమ ప్రదర్శన రాబట్టడానికి తను పడే తపన అలాంటిది. అనవసరమైన కాంట్రవర్సీలకు వెళ్లొద్దని నేను చెబుతుంటాను. ఎందుకంటే తను ఇచ్చిపడేసే గోత్రం అయితే, నేను దెబ్బలు తీసుకునే రకం. అలాంటి వ్యక్తి మన తెలంగాణ గడ్డకు, దేశానికి భవిష్యత్తులో ఎంతగానో సేవ చేస్తాడన్న నమ్మకం నాకుంది. ఈ సినిమాలో నటించిన శ్రీలీల గారు అద్భుతంగా నటించారు. తన పాత్ర ఇప్పటివరకు తను చేసిన అన్ని పాత్రల్లో గుర్తుండిపోతుంది. కేవలం నా మీద నమ్మకంతో కథ కూడా వినకుండా నటించడానికి వచ్చిన రాశీ ఖన్నా గారికి, అలాగే సీనియర్ నటులు కేఎస్ రవికుమార్ గారికి, పార్థిబన్ గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు. ఈ సినిమా 'గబ్బర్ సింగ్' అంతటి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. అయితే, తుది తీర్పు ఎప్పుడూ ప్రజలదే. మా వంతుగా మేమందరం మా బెస్ట్ ఎఫర్ట్ పెట్టాం. ఆంధ్రప్రదేశ్‌లో ఏ హీరో సినిమా అయినా, అది 'పుష్ప' అయినా, ఎన్టీఆర్ గారి సినిమా అయినా, 'కల్కి' అయినా... అందరి సినిమాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఎవరూ దేహీ అని అడగాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇది మన భారతీయ సినిమా. ఫ్యాన్ వార్స్ వదిలేసి అందరినీ గౌరవించుకుందాం. చివరగా ఒకటి చెప్పాలనుకుంటున్నాను. మీరు లేకపోతే పవన్ కల్యాణ్ లేదు. మీకూ నాకూ మధ్య దూరం కేవలం రెండు గుండెల దూరమే.

# మహాసంద్రం

ఉదయాన్ని ముక్కున కరచుకొని

రేవంత్‌రెడ్డి జూనియర్ యోగిలా మారారు.. హరీశ్‌రావు సెటైర్లు

నెతన్యాహు మరణవార్త 'ఫేక్ న్యూస్'.. క్లారిటీ ఇచ్చిన ఇజ్రాయెల్

మొయినాబాద్ డ్రగ్స్ కేసు.. కఠిన చర్యలు తప్పవు: ఈగల్ ఎస్పీ గ

మా డ్రోన్లు కాపీ చేసి మాపైనే నిందలు.. ఇరాన్ ఘాటు వ్యాఖ్యలు

శ్రీ పరాభవ నామ సంవత్సరంలో పండుగలు - ముఖ్యదినాలు

మా కొద్దు.. ఈ ఇందిరమ్మ ఇళ్లు!

సీబీఎస్ఈ షాకింగ్ నిర్ణయం..12వ తరగతి పరీక్షలు రద్దు

అరెరే ఇలా జరిగిందేంటీ.. ఈ దొంగ ఎలా దొరికాడో చూస్తే నవ్వు ఆపు

జగన్ దంపతులను విచారించాల్సిన అవసరం ఉంది: వైఎస్ సునీత

భారత్ వరుసగా అద్భుతాలు సాధించడం గర్వంగా ఉంది: రోహిత్ శర్మ

జనసేన బలోపేతానికి కృషి : నాగబాబు

మంచిరేవులలో పాత రాతియుగం నాటి పనిముట్టు గుర్తింపు

అసోం ఎన్నికలు 2026: కాంగ్రెస్ రెండో జాబితా విడుదల!

రేవంత్‌రెడ్డి జూనియర్ యోగిలా మారారు.. హరీశ్‌రావు సెటైర్లు

నెతన్యాహు మరణవార్త 'ఫేక్ న్యూస్'.. క్లారిటీ ఇచ్చిన ఇజ్రాయెల్

మొయినాబాద్ డ్రగ్స్ కేసు.. కఠిన చర్యలు తప్పవు: ఈగల్ ఎస్పీ గ

మా డ్రోన్లు కాపీ చేసి మాపైనే నిందలు.. ఇరాన్ ఘాటు వ్యాఖ్యలు

శ్రీ పరాభవ నామ సంవత్సరంలో పండుగలు - ముఖ్యదినాలు

మా కొద్దు.. ఈ ఇందిరమ్మ ఇళ్లు!

సీబీఎస్ఈ షాకింగ్ నిర్ణయం..12వ తరగతి పరీక్షలు రద్దు

అరెరే ఇలా జరిగిందేంటీ.. ఈ దొంగ ఎలా దొరికాడో చూస్తే నవ్వు ఆపు

జగన్ దంపతులను విచారించాల్సిన అవసరం ఉంది: వైఎస్ సునీత

భారత్ వరుసగా అద్భుతాలు సాధించడం గర్వంగా ఉంది: రోహిత్ శర్మ

జనసేన బలోపేతానికి కృషి : నాగబాబు

మంచిరేవులలో పాత రాతియుగం నాటి పనిముట్టు గుర్తింపు

అసోం ఎన్నికలు 2026: కాంగ్రెస్

రెండో జాబితా విడుదల!

సైబీరియన్ పక్షులు కొన్ని<br>
సమూహాలు సమూహాలుగా<br>
ఇక్కడి పిట్టగూళ్ళలో వాలి<br>
తెలియని తపమేదో<br>
ఆచరిస్తాయి<br>
సూర్యుడి రాక కంటే ముందే<br>
ఇక్కడ రంగుల హరివిల్లులు<br>
తూర్పు పడమరల మధ్య<br>
లోలకాలై కదులుతుంటాయి<br>
ఈ తీరం ఏ మంత్రశక్తులూ లేని<br>
దేవతలు నడయాడే<br>
మరో ప్రపంచం<br>
కాలధర్మం తెలియని కోకిలలు<br>
కాకిగూళ్ళపై వాలి<br>
రెక్కలు మూసుకుంటాయి<br>
చిగురు మోముల అభిసారికలు<br>
అబద్ధాలను పొట్లం కట్టుకొని<br>
సత్యంతో పాటు<br>
కొన్ని జ్ఞాపకాలను<br>
కొన్ని వెచ్చని అనుభూతులను<br>
ఊహల కొక్కానికి వేలాడదీసిన<br>
కొత్తలోకం వైపు అడుగులేస్తాయి<br>
పల్లె కొలనులో విరిసిన<br>
కలువరేకులు కొన్ని<br>
ఇక్కడి పూటకూళ్ళ ఇండ్లల్ల<br>
గాలిమేడలు కడుతూ<br>
మృగతృష్ణల దిక్కు<br>
పరుగులు పెడతాయి<br>
ఒక కథను వ్యథను<br>
మోసుకొని ఇక్కడ వాలే<br>
ప్రతి వలస పక్షి రెక్కల మీద<br>
నిత్యం ఆకలి శత్రువుతో<br>
యుద్ధం చేస్తున్న జాడలు<br>
మధ్యతరగతి మజ్బూరీలు<br>
కొత్తలు నిండిన కీసలు<br>
ఇనుప గజ్జెల పాదాలు

# గ్యాస్ సిలిండర్ కోసం పడిగాపులు

ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ కోసం జిల్లాలో గృహిణులు పడిగాపులు గాస్తున్నారు. గతంలో బుకింగ్ చేసిన 24 గంటలలోపు డెలివరీ చేసే వారు అయితే ఇప్పుడు 3 నుంచి ఆరురోజులు పడుతుందని ఆవేదన చెందుతున్నారు. జిల్లాలో 8లక్షల 9వేల ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఇజ్రాయిల్- ఇరాన్ యుద్ధం నేపథ్యంలో గత 15 రోజుల నుంచి చమురు దిగుమతులు నిలిచిపో యాయి. దీంతో వంటి గ్యాస్‌కు భారీగా డిమాం డ్ పెరిగింది. ఒక గ్యాస్ సిలిండర్ కోసం గృహి ణులు బుకింగ్ చేస్తే 3 నుంచి 6 రోజుల పడుతుంది. దీంతో ఇంట్లో వంట ఎలా చేయా లో అర్థం కావడంలేదని జిల్లాలో గృహిణులు ఆ వేదన చెందుతున్నారు. ఈలోగా అవసరాల కోసం బంధువుల నుంచి, స్నేహితుల నుంచి గా నీ గ్యాస్ సిలిండర్లను తీసుకొచ్చి కుంటున్నారు. ఎల్పీజీ గ్యాస్ వచ్చిన తర్వాత ఇస్తామనీ సర్దుబాటు చెప్పి తెస్తున్నారు. గ్యాస్ డిమాండ్ నేపథ్యంలో ఇంట్లో వంట చేయడం మహిళలకు పెనుసవాల్‌గా మారింది. పైగా గ్యాస్ బుకింగ్ కు దేశవ్యాప్తంగా ఒకే నంబర్ ఉండడంతో ఒత్తిడి పెరిగిపోయి బుకింగ్ అవ్వడం లేదని జిల్లావాసులు అంటున్నారు. అర్ధరాత్రి 12 గం టల తర్వాత మాత్రమే బుకింగ్‌లు జరుగుతు న్నాయని చెబుతున్నారు. ఆన్‌లైన్‌లో బుకింగ్ కాకపోతే కనీసం ఆఫ్‌లైన్‌లో బుకింగ్ చేయాల ని గ్యాస్ ఏజెన్సీల చుట్టూ తిరిగినా ప్రయోజనం శూన్యంగానే ఉంది.

**బుకింగ్‌కు గడువు పెంపు** గతంలో పట్టణాల్లో బుకింగ్‌కు బుకింగ్‌కు మధ్య గడువు 21 రోజులుగా ఉండేది. అయితే ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో 25 రోజులు గడువు పెంచారు. దీంతో పట్టణాల్లో ఒక గ్యాస్ సిలిండర్ బుకింగ్ చేసిన తర్వాత మరో 25 రోజుల తర్వాతే బుకింగ్‌కు అవకాశం లభిస్తోంది. అలాగే గ్రామాల్లో అయితే 45 రోజుల తర్వాత గానీ బుకింగ్‌కు అవకాశం లేదు. ఇలా కొత్త నిబ ంధనలతో జిల్లాలో మహిళలు బెంబే లెత్తితు న్నారు. సాధారణంగా పట్టణాల్లో ఒక కుటుం బానికి ఒక రెగ్యూలర్ బండతోపాటు అద నంగా మరో సిలిండర్ అందుబాటులో ఉంటాది. అయి తే నలుగురు నుంచి ఆరుగురు సభ్యులు ఉండే కుటుంబం అయితే 20 రోజులకే సిలిండర్ వినియోగిస్తున్నామని గడువు పెంచడం వల్ల గ్యాస్ సిలిండర్ అ యిపోయిన వెంట నే ఎలా బుకింగ్ చే యగలమని ప్రశ్ని స్తున్నారు. కేంద్రం నిబంధనల వల్ల ఇబ్బందులు పడుతున్నామని జిల్లా వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వాణిజ్య అవసరాలకు ఎల్పీజీ గ్యాస్** వాణిజ్య గ్యాస్ సిలిండర్లు సరఫరా ఆశించిన స్థాయిలో లేకపోవడం వల్ల ఎల్పీజీ గ్యాస్(వంట ఇంటి గ్యాస్)ను జిల్లాలో రెస్టారెంట్లు, హోటళ్లు, తినుబండరాల దుకాణాల్లో విచ్చలవిడిగా విని యోగిస్తున్నారు. గ్యాస్ బండ బహిరంగంగా కని పించకుండా రహస్యంగా వినియోగి స్తున్నారు. ఈ నేపథ్యంలో గత 3 రోజుల నుంచి అధికార బృందాలు హోటళ్లపై దాడులు చేసి వాణిజ్య అవస రాలకు వినియో గిస్తున్న ఎల్పీజీ సిలిండర్లు 45 సీజ్ చేశారు. 22 మం దిపై 6(ఏ) కేసులు నమోదు చేశారు. దీన్ని బట్టి అర్థమవుతుంది ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు ఎలా పక్కదారి పడు తున్నాయోనని పలువురు అంటున్నారు. ఈ నేపథ్యంలో తని ఖీలు ముమ్మరం చేయాల్సిన అవసరం ఉంది.

**గణనీయంగా పెరిగిన బుకింగ్స్** జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ బుకింగ్‌లు గణనీయంగా పెరిగిపోయాయి. 3 రెట్లు వరకు బుకింగ్స్ పెరిగిపోయినట్లు గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు చెబుతున్నారు. దీని వల్ల సిలిండర్లను సకాలంలో డోర్ డెలివరి చేయలేక పోతున్నారు. ఒక సారి బుకింగ్ అయిన తర్వాత ఎప్పుడొస్తుందో తెలియడం లేదని మహిళలు వాపోతున్నారు.

**కట్టెల పొయ్యి మీదే వంటలు** గత 15 రోజుల నుంచి చమురుకు ఏర్పడిన కొరత నేపథ్యంలో బుకింగ్ చేసినా గ్యాస్ బండ సకాలంలో ఇంటికి చేరుకోవడంలేదు. దీంతో ఆరురోజులు గ్యాస్ కోసం ఎదురు చూసిన తర్వాత కట్టెల పొయ్యి సిద్ధం చేసుకుని వంటలు చేసే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో కట్టెల పొయ్యికు కొంత వరకు డిమాండ్ నెలకొంది.

## అమరావతిలో రేపు అమరజీవి విగ్రహాన్ని ఆవిష్కరించనున్న సీఎం చంద్రబాబు

పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కేవలం ఆరు నెలల రికార్డు సమయంలో ఈ భారీ విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేసింది. ఈ విగ్రహం తయారీకి 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ స్ట్రక్చర్‌ను వినియోగించారు. ప్రాజెక్టులో భాగంగా రెండో దశలో ఇక్కడ ఒక మ్యూజియం, ఫోటో గ్యాలరీ, ఆడిటోరియం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ వంటివి నిర్మించనున్నారు. ఈ కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడకు బయలుదేరి వెళతారు. సాయంత్రం 5:40 గంటలకు విజయవాడలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ముస్లిం మైనారిటీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపి, వారితో కలిసి ఆయన ఇఫ్తార్ స్వీకరిస్తారు.

## డ్రగ్స్ ఎఫెక్ట్: ఎంపీ పుట్టా మహేశ్ కు టీడీపీ షోకాజ్ నోటీసు

ఫాంహౌస్‌లో జరిగిన ఘటన, ఆ తర్వాత మీడియాలో వచ్చిన కథనాలను పార్టీ అధిష్ఠానం చాలా సీరియస్‌గా తీసుకుందని ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ పరిణామాలు పార్టీ ప్రతిష్ఠకు తీవ్ర భంగం కలిగించే విధంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. "ఈ అంశంపై సమగ్ర నివేదిక వచ్చే వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని పార్టీ మిమ్మల్ని ఆదేశిస్తోంది. ఈ వ్యవహారానికి సంబంధించి మీ లిఖితపూర్వక వివరణను 5 రోజుల్లో పార్టీకి అందజేయాలి" అని నోటీసులో పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. పుట్టా మహేశ్ ఇచ్చే వివరణను పరిశీలించిన తర్వాత పార్టీ అధిష్ఠానం తదుపరి చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు.



# పేద విద్యార్థులకు అండగా వరల్డ్ విజన్ ఇండియా స్వచ్ఛంద సంస్థ







## మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 15 ( నంది పత్రిక )**నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం 'వరల్డ్ విజన్ ఇండియా' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరై, సంస్థ గుర్తించిన విద్యార్థులకు స్వయంగా ప్లేట్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ, 2019లో స్థాపించబడిన వరల్డ్ విజన్ ఇండియా సంస్థ సమాజంలో విద్య, ఆరోగ్యం మరియు బాలల భద్రత కోసం విశేష కృషి చేస్తుందన్నారు. ఇప్పటివరకు ఈ సంస్థ ద్వారా 15 గ్రామాలలో మొత్తం 2040 మంది పేద విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేయడం మంచి శుభ పరిణామం అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు మరిన్ని ముందుకు వచ్చి పేద ప్రజలకు, విద్యార్థులకు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో వరల్డ్ విజన్ ఇండియా ఆఫీసర్ తిరుపతిరావు ,

ప్రోగ్రాం కోఆర్డినేటర్లు జేసి, రవికుమార్ లతో పాటు టిడిపి నాయకులు, అయ్యలూరు మాజీ సర్పంచ్ త్రిలింగేశ్వర్ రెడ్డి, మునగాల విశ్వనాథరెడ్డి, కామిని మల్లికార్జున, చంద్రశేఖర్ రెడ్డి మరియు సంస్థ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్





**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 15 ( నంది పత్రిక )** పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి మంచి మనసుకు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు 29 మంది లబ్ధిదారులకు 33 లక్షల 57 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, ,వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు నాకు విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 29 మందికి వచ్చిన 33 లక్షల 57 వేల రూపాయలను చెక్కుల రూపంలో మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్ , నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కామిని మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు






## బిసి ల అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం.

### జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు డీసీఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్.

**బేతంచెర్ల మార్చి ( నందిపత్రిక ).** జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బేతంచెర్ల పట్టణం నందు బిసిల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు డీసీఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బిసిలకు అట్రాసిటీ చట్టం తీసుకుని రావడం జరిగింది. అలాగే బిసి కులగనణ చేపట్టి, బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించినందుకు ఈ సందర్భంగ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బిసిల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాము. అలాగే

బిసి స్వతంత్రం వచ్చినప్పటి నుంచి కూడా జరుగుతున్న అన్యాయాలపై పోరాటం చేస్తున్న జాతీయ బిసి సంక్షేమ సంఘం బేతంచెర్ల మండలంలో గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు పెద్ద ఎత్తున పటిష్టం చేయడానికి నిర్ణయం తీసుకుని, ఇప్పటి వరకు పోరాటం చేస్తు దేశం, రాష్ట్రం, జిల్లా,మండల, గ్రామస్థాయిలో బీసీ కమ్యూనిటీల ద్వార బిసిల చేతి వృత్తుల ద్వారా ఈ దేశానికి సంపద ను అందిస్తున్నాము.కాని బిసిల బ్రతుకులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయి.జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు,అనేక పోరాటాలు చేయడం జరిగిందని,పోరాటాల ఫలితంగానే విద్యలో రాజకీయాల్లో సామాజికంగా,ఆర్థిక పరంగా కొన్ని వెసులు బాటులైతే లభించాయి కాని, బిసిలకు కేంద్రస్థాయిలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి.బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి. మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్ కోట కల్పించాలని తెలిపారు ఈ సమావేశంలో యువజన సంఘం అధ్యక్షులు లక్ష్మీ నారాయణ,జిల్లా అధ్యక్షులు కురుమూర్తి, జిల్లా కార్యదర్శి, సర్పంచ్ ల సంఘము జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, కౌన్సిలర్ అంజి, వెంకటేశ్వర్లు, రాముడు, చంద్ర,నాగరాజు, రాఘవేంద్ర, వెంకటేశ్వర్లు,చిన్న, జాతీయ బిసి సంక్షేమ సంఘం నాయకులు,బిసిలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా దివంగత పోతిరెడ్డి ధీరజ్ రెడ్డి జ్ఞాపకార్థం రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు

### ఏప్రిల్ 2 నుండి యర్రగుంట్ల పల్లిలో క్రీడా సంబరం

### విజేతలకు భారీ నగదు బహుమతులు ట్రోఫీలులిముఖ్య అతిథులుగా మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి






**నంది పత్రిక – ప్యాపిలి** మండలంలోని యర్రగుంట్ల పల్లి గ్రామంలో దివంగత పోతిరెడ్డి ధీరజ్ రెడ్డి జ్ఞాపకార్థం రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ధీరజ్ రెడ్డి స్నేహితుల ఆధ్వర్యంలో జరగనున్న ఈ క్రీడా సంబరానికి యర్రగుంట్ల పల్లిలోని బర్డ్స్ పాఠశాల మైదానం వేదిక కానుంది. ఈ టోర్నమెంట్‌లో ప్రతిభ చాటిన జట్లకు నిర్వాహకులు భారీ నగదు పురస్కారాలను ప్రకటించారు.

ప్రథమ బహుమతి ₹5,116, ఆకర్షణీయమైన ట్రోఫీ.

ద్వితీయ బహుమతి 35,116, ట్రోఫీ.

తృతీయ బహుమతి 15,116 ట్రోఫీ.

నాల్గవ బహుమతి: ₹,116 మరియు ట్రోఫీ.ఈ క్రీడల ప్రారంభ, ముగింపు ఉత్సవాలకు మాజీ ఆర్థిక శాఖ మంత్రి వర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, యువ నాయకులు బుగ్గన అర్జున్ అమర్‌నాథ్ రెడ్డితో పాటు పోతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, వేంకటేశ్వర రెడ్డి, రజనికాంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఏప్రిల్ 2, 2026 గురువారం

**నమోదు గడువు ఏప్రిల్ 1, సాయంత్రం 5 గంటల వరకు,**

**ప్రవేశ రుసుము 1000/రూ.బంతి ఖర్చు 100/రూ. అదనం,** సమయం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మ్యాచ్‌లు జరుగుతాయి. ప్రతి మ్యాచ్ 8–10 ఓవర్ల పాటు ఉంటుంది. ధీరజ్ రెడ్డి పుట్టినరోజైన ఏప్రిల్ 30న విజేతలకు బహుమతుల ప్రదానం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఆసక్తి గల జట్లు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఇతర వివరాల కోసం 9492345654, 9963656329, 9866504487 నంబర్లను సంప్రదించాలని నిర్వాహక కమిటీ సభ్యులు కోరారు.

## నంద్యాల లో రాయలసీమ ఐ.ఎం.ఎ. శాఖల నాయకులకు ప్రాంతీయ కార్యశాల ప్రారంభించిన ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాల రాజు.

### ఐ.ఎం.ఎ. సామాజిక బాధ్యత లో భాగంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలి: డాక్టర్ బాల రాజు.




**నంద్యాల సిటీ బ్యూరో 15 ( నంది పత్రిక )** ఐ.ఎం.ఎ. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ నిర్వహణలో ఆదివారం స్థానిక మధుమణి సమావేశ భవనంలో రాష్ట్ర ఐ.ఎం.ఎ. మూడవ జోన్ లోని రాయలసీమ,నెల్లూరు జిల్లాలలో ఉన్న పట్టణ,నగర శాఖల నాయకులకు ప్రాంతీయ కార్యశాల నిర్వహించారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాల రాజు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యశాల ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాల రాజు మాట్లాడుతూ . సామాజిక బాధ్యత లో భాగంగా ఐ.ఎం.ఎ. శాఖలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఐఎంఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ఐఎంఏ శాఖల ద్వారా వైద్యులకు నిరంతర వైద్య విద్యా కార్యక్రమాలలో భాగంగా వైద్య రంగంలో వస్తున్న ఆధునిక విధానాలు, మార్పులపై వైజ్ఞానిక సదస్సులు రాష్ట్రవ్యాప్తంగా నిరంతరం నిర్వహిస్తున్నామన్నారు. కార్యాశాలలో అధ్యక్ష కార్యదర్శుల బాధ్యతలపై ఐఎంఏ మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాల మద్దయ్య, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాయి ప్రసాద్, ఐఎంఏ శాఖల పరిపాలన, నిర్వహణ విధానం, ఐఎంఏ వైద్యుల రాష్ట్ర సంక్షేమ పథకాలపై ఐఎంఏ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పోలవరపు ఫణిధర్,ఐఎంఏ జాతీయ, రాష్ట్ర వైజ్ఞానిక విభాగాలపై, ప్రచురణ లపై ఐఎంఏ రాష్ట్ర ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ పి.ఎస్. శర్మ, ఐఎంఏ ఆవిర్భావ చరిత్ర, ఐఎంఏ కేంద్ర, రాష్ట్ర శాఖల నిర్మాణంపై, వివిధ అనుబంధ విభాగాల గురించి, జాతీయ, రాష్ట్ర కార్యవర్గ ఏర్పాటు విధానాలపై ఐఎంఎ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నాయకత్వ లక్షణాలపై, నాయకులకు అవసరమైన భావ ప్రకటన,ఉపన్యాస నైపుణ్యాలపై ఐఎంఏ నంద్యాల మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు, ప్రసంగించారు. ఐఎంఏ రాష్ట్ర నాయకులను, వక్తలను నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మహమ్మద్ రఫీ,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి,రాష్ట్ర ఐఎంఏ సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, కార్యశాల కన్వీనర్ డాక్టర్ విజయభాస్కర రెడ్డి శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుభాష్ చంద్రబోస్,ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు త్యాగరాజ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏవి సుబ్బారెడ్డి, రాయలసీమ, నెల్లూరు జిల్లాల నుండి వివిధ ఐఎంఏ పట్టణ శాఖలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.




## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి బ్యూరో చీఫ్ మార్చి 15 నంది పత్రిక** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మార్చి 16వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు



# పండుగ వేళా పేదల కళ్ళలో ఆనందం చూడటమే ఆయన లక్ష్యం





**బేడా బుడగజంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి,38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు**

**మంత్రి వర్యులు .ఫరూక్ గారి సతీమణి చీ.వీ.స.షహనాజ్ గారి జ్ఞాపకార్ధంతో పేద ముస్లిం వితంతు మహిళలకు చీరలు,నిత్యావసర సరుకులు (తోఫా) పంపిణీ కార్యక్రమం**

**పేద వితంతు ముస్లిం మహిళలకు చీరలు, నిత్యావసర సరుకులు (తోఫా)పంపిణీ చేసిన నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి .ఫిరోజ్**

నంద్యాల సిటీ బ్యూరో మార్చి 15 ( నంది పత్రిక ) నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు రంజాన్ పండుగ సందర్భంగా మంత్రి వర్యులు చీ.వీ.స.ఫరూక్ గారి సతీమణి జ్ఞాపకార్థంగా పేద వితంతు ముస్లిం మహిళలకు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చీ.వీ.స.ఫిరోజ్ గారి చేతుల మీదగా చీరల పంపిణీ చేసిన 38వ వార్డు ఇం చార్జి తాటికొండ బుగ్గరాముడు.ఈ కార్యక్రమంలో చీ.వీ.స.ఫిరోజ్ గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రంజాన్ మరియు క్రిస్టమస్ పండగలకు చీరల పంపిణి మరియు నిత్యావసర సరుకులు (తోఫా) పంపిణీ చేస్తున్న బుగ్గరాముడు గారిని ఆయన అభినందించారు.అదేవిధంగా వార్డు నందు రోడ్లు, డ్రైనేజి, వీధి లైట్లు ఎటువంటి సమస్య ఉన్న త్వరితగతిన పూర్తిచేసి వార్డును మరింత అభివృద్ధి బాటలో ముందుకు తీసుకువెళతాము అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ పండుగ వేళా పేదలకు చీరల పంపిణీ మరియు నిత్యవసర సరుకులు(తోఫా) పేదలకు పంచడం చాలా ఆనందంగా ఉంది అని ఆయన అన్నారు. అదేవిధంగా వార్డు నందు ఎవరు మరణించిన,ఎవరి వివాహం జరిగిన వారికి మంత్రి వర్యులు చీ.వీ.స.ఫరూక్,చీ.వీ.స.ఫిరోజ్,చీ.వీ.స.ఫయాజ్ గారి అదేశాలతో వారికి ఆర్థిక సహాయం చేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 500 మందికి చీరెలు,300 మందికి తోఫా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్ బాబు,అడ్వకేట్ నందము బాబు రావు,హిమామ్ హుస్సేన్,వడ్డే నాగేంద్ర,కల్కి రాఘవేంద్ర, కోటీశ్వరుడు, సౌభాగ్యవతి, ప్రసాద్ రెడ్డి,నాగేశ్వరరావు,శ్రీకాంత్ నాయుడు,పద్మ, సాయిరాం లాయర్,తదితర టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## విద్యుత్ లైన్ మెన్ నాగారాజుశేఖర్ కు ఘన సత్కారం





బేతంచెర్ల మార్చి 15 ( నందిపత్రిక ). విద్యుత్ లైన్మెన్ నాగరాజ శేఖర్ కు ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ తరపున ఉత్తమ లైన్మెన్ గా ఢిల్లీలో రాష్ట్రం తరపున అవార్డు అందుకున్న సందర్భంగా,నాగరాజశేఖర్ కు శేషారెడ్డి హై స్కూల్ 1994-1995 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన మిత్రులందరూ కలసి,నాగరాజు శేఖర్ కు వారి నివాసం దగ్గర ఘనంగా పూలమాలవేసి శాలువలతో సన్మానం చేయడం జరిగింది అలాగే అవార్డు తీసుకున్న ఫోటోని బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాగరాజుశేఖర్ కు ఈ అవార్డు ఏ విధంగా వచ్చినది , అతను పడ్డ శ్రమ గురించి మిత్రులందరూ మాట్లాడడం జరిగింది. ఎంతో కృషి, పట్టుదలతో పని చేస్తే గానీ, ఇలాంటి అవార్డులు వస్తాయన్నారు.ఈ విధంగా జాతీయ స్థాయిలో రాష్ట్ర తరపున ఉత్తమ లైన్మెన్ గా ఎన్నికైనందుకు శేఖర్ అవార్డు అందుకున్న సందర్భంగా మేమందరం చాలా సంతోషిస్తున్నాం అని మిత్ర బృందం అన్నారు.ఈ సందర్భంగా విద్యుత్తు అధికారులకు అలాగే ప్రజలకు మామిత్రులందరి తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తున్నామని, అలాగే శేఖర్ తల్లిదండ్రులను కూడా శాలువలతో సన్మానించడం ఆదివారం నాడు జరిగింది. ఈ కార్యక్రమంలో మిత్రులు,సుబ్బయ్య,రామన్ గౌడ్,జనార్ధన్,పిక్కిలి శ్రీను,విష్ణు, పరమేశ్వర్ రెడ్డి,కృపరాజు,సురేష్, మధు,వెంకటేశ్వర్లు,భాస్కర్, సతీష్,ఆనందరావు,జమీల్ భాష, సునీల్,నాగరాజు,ఆనందరావు, శంకర్,గణేష్,మహిళా మిత్రులు ఉమ,అనురాధ,పద్మావతి, మహేశ్వరి,నాగలక్ష్మి,సునీత తదితరులు పాల్గొన్నారు

# నేటి నుండి పది పరీక్షలు..

### పది పరీక్షలకు సర్వం సిద్ధం..

నంద్యాల బ్యూరో, మార్చి15(నంది పత్రిక):-నేటి నుండి పది పరీక్షలు ప్రారంభం కానున్నాయి.. ఈ పరీక్షలు ఏప్రియల్ 1 వ తేది వరకు జరుగకనున్నాయి.ఇప్పటికే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పగడ్బందీ ఏర్పాట్లను జిల్లా అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసినట్లు తెలుస్తుంది. జిల్లా వ్యాప్తంగా 135 పరీక్షా కేంద్రాల్లో 25,035 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయనున్నారు. అందులో 15,942 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుండి హాజరౌతుండగా, ప్రయివేట్ పాఠశాలల నుండి 9,093 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు.వీటిలో 13,039 మంది బాలురు కాగా, 11,996 మంది బాలికలు మొత్తం 25,035 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.పరీక్షల నిర్వహణకు 250 మంది సిబ్బందినీ ఉపయోగిస్తున్నారు., చీఫ్ సూపరింటెండెంట్లుగా 130 మంది, డిపార్ట్మెంటల్ అధికారులుగా 135 మందిని, సిట్టింగ్ స్క్వాడ్ గా 30 మందిని, ఫ్లయింగ్ స్క్వాడ్ గా 6 మందిని నియమించారు.జిల్లాలో సమస్యత్మక పరీక్షా కేంద్రాలను గుర్తించి వాటిలో ఎలాంటి మాస్ కాఫీయింగ్ జరుగకుండా సీసీ కెమెరాలు అమర్చినట్లు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటికే సమస్యత్మకంగా గుర్తించిన 8 పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు అమర్చడం జరిగింది. ఈ కేంద్రాల్లో నిఘా నీడలో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

**పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు ..**

జిల్లాలో 16 వ తారీఖునుండి ప్రారంభం కానున్న పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడం తోపాటు ఆ ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు.అలాగే పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్ లు తెరుచుకోకుండా బంద్ చేయడంతోపాటు గట్టి పోలీస్ నిఘా ఉంచనున్నారు.అలాగే పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ గూడ్స్ అనుమతించేది లేదని అధికారులు స్పష్టం చేస్తారు.

**ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం** పది పరీక్షలు రాయబోయో విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సుదూర ప్రాంతాల్లోను, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థుల సౌలభ్యం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో హాల్ టికెట్ చూపిస్తే చాలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసే వెసులుబాటును ఆర్టీసీ అధికారులు కల్పించారు.

**అబ్జార్వర్స్ గా ఎం ఈ ఓ లు**

పది పరీక్షలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా పరీక్షలు జరిగేందుకు మండల స్థాయిల్లో అబ్జార్వర్లుగా ఎం ఈ ఓ -1,ఎం ఈ ఓ -2 లను నియమించారు. వీరు అన్ని పరీక్షా కేంద్రాల్లో తిరిగి ఫర్నిచర్ సరిపడా ఉందా లేదా పరిశీలించి పరీక్షల ప్రారంభం నాటికీ ఎన్ని కేంద్రాల్లో ఫర్నిచర్ కల్పించేలా చర్యలు తీసుకున్నారు.

**పరీక్షా కేంద్రాల్లో ఫర్నిచర్ ఏర్పాటు**

పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా మంచినీటి సౌకర్యం కల్పించడంతోపాటు విద్యార్థులు క్రింద కూర్చోకుండ ఉండేలా ఫర్నిచర్, ఫ్యాన్ లు, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టారు.ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు, ప్రతి కేంద్రం వద్ద ఒక ఏ ఎన్ ఎం ను ఏర్పాటు చేయనున్నారు.

## విద్యుత్ లైన్ మెన్ నాగారాజుశేఖర్ కు

## పంచ సూత్రాలతో ఇంటింటా సర్వే

బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 15: పంచ సూత్రాలతో ఇంటింటా సర్వే నిర్వహించి రైతన్న మీకోసం వారోత్సవాలు నిర్వహిస్తామని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు. బండి ఆత్మకూరు మండలంలో అన్ని గ్రామాలలో రైతన్న మీకోసం వారోత్సవాలు ఈనెల 16 నుండి 25 వరకు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సర్వేలో భాగంగా ఖరీఫ్ 2026 కి సంబంధించి కార్యచరణ ప్రణాళిక తయారీకి రైతుల నుండి సూచనలు ఫిర్యాదులను సేకరిస్తామని పేర్కొన్నారు. గ్రామంలో రైతు సేవా కేంద్రం సహాయ సంచాలకులు ఇంజనీరింగ్ అభ్యుదయ రైతులతో మూడు బృందాలుగా ఏర్పడి ప్రతిరోజు 90 కుటుంబాలు సర్వే చేసి మండల మొత్తం 7943 కుటుంబాలు సర్వే నిర్వహిస్తారని పేర్కొన్నారు అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం నిర్దేశించిన పంచ సూత్రాలు నీటి భద్రత డిమాండ్ ఆధారిత పంటలు అగ్రిటెక్ ఆహార శుద్ధి మరియు ప్రభుత్వం మద్దతు గురించి వివరించి జియో పెన్షన్ ద్వారా పకడ్బందీగా సర్వే పూర్తి చేయాలని సిబ్బందికి ఏవో సూచించారు. రైతులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఏఓ విజ్ఞప్తి చేశారు ఘన సత్కారం

## తప్పిపోయిన వ్యక్తి ఆచూకీ తెలపండి.



శిరివెళ్ళ. (నంది పత్రిక) మండల పరిధిలోని గంగవరం గ్రామానికి చెందిన ఆనకాల లక్ష్మీనరసయ్య వయసు 34 అను వ్యక్తి సుమారు 70 రోజుల క్రితం తప్పిపోయాడని ఆచూకీ తెలిపి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. డిసెంబర్ నెల 31వ తేదీ 2025 న బయటికి వెళ్లిన లక్ష్మీ నరసయ్య తిరిగి రాలేదని తెలియజేశారు లక్ష్మీ నరసయ్య ఆచూకీ కోసం మార్చి 11న జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగె ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీ ఇచ్చినట్లు భార్య రమణమ్మ, తల్లిదండ్రులు పాములేటి నాగలింగమ్మ పేర్కొన్నారు. సుమారు 70 రోజులుగా ఆచూకీ తెలియకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు పలు అనుమానాలు రేకెత్తుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# పదవ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన బందోబస్తు

**జిల్లా వ్యాప్తంగా 130 పరీక్షా కేంద్రాల ఏర్పాటు..**

**పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా సజావుగా పరీక్షలు నిర్వహించేలా చర్యలు**

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**



నంద్యాల బ్యూరో, మార్చి15(నంది పత్రిక):- నంద్యాల జిల్లా వ్యాప్తంగా 130 పరీక్ష కేంద్రాలలో సోమవారం నుండి పదవ తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం12.45 గంటల వరకు నిర్వహించనున్న సందర్భంగా పరీక్షలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ తరుపున అన్ని పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు.పరీక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పోలీ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు.పరీక్ష పేపర్లు కేంద్రాలకు తీసుకొచ్చేటప్పుడు, సమాధాన పత్రాలు తీసుకెళ్లేటప్పుడు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలు ఆవరణలో బయట వ్యక్తులు లేకుండా చర్యలు తీసుకున్నామని, పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 130 పరీక్ష కేంద్రాలలో సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో అవసరమైన వరకు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ పేర్కొన్నారు.ఎలాంటి అవకతవకలు, మాల్ ప్రాక్టీసుకు అవకాశం లేకుండా పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని పోలీస్ అధికారులకు ఎస్పీ ఆదేశించారు.ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులతో పాటు పరీక్ష విధులు నిర్వహించే అన్ని శాఖల సిబ్బంది నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు , పరీక్షలకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర సిబ్బంది లేదా వ్యక్తులు గానీ ఉండరాదని తెలిపారు. మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్కు విద్యార్థులు ఎవరైనా పాల్పడినా, లేదా వారికి ఎవరైనా సహకరించినా, వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ ఆ ప్రకటనలో తెలిపారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల బ్యూరో, మార్చి, 15(నంది పత్రిక):- నేడు (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్లో కూడా సమర్పించవచ్చన్నారు. అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్సైట్లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు. అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

# రేపు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు నంది పత్రిక.... కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు.ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా వెబ్సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.



## రేపు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

కర్నూలు నంది పత్రిక.... కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు.ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా వెబ్సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.



## ఉగాది రంజాన్ పండగల ఆఫర్ల పేరుతో సైబర్ మోసాలు...

**సోషల్ మీడియా, వాట్సాప్, ఎస్ ఎం ఎస్ లలో భారీ డిస్కౌంట్ ల పేరుతో వచ్చే లింకులు ఎక్కువగా సైబర్ మోసాలే.- తెలియని లింకులు క్లిక్ చేయవద్దు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి....- కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**



**కర్నూలు నంది పత్రిక....** ఉగాది , రంజాన్ పండగల సందర్భంగా భారీ డిస్కౌంట్లు, ప్రత్యేక ఆఫర్ల పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.సోషల్ మీడియా, మెసేజ్‌లు, వాట్సాప్ లింకుల ద్వారా ఆకర్షణీయమైన ఆఫర్లు పంపించి బ్యాంక్ వివరాలు, లు తీసుకుని డబ్బులు దోచుకునే ఘటనలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు. తెలియని వ్యక్తులకు బ్యాంక్ ఖాతా వివరాలు, కార్డ్ వివరాలు లేదా లను చెప్పకూడదని హెచ్చరించారు.బ్యాంక్ అధికారులు ఎప్పుడూ ఫోన్‌లో లేదా కార్డు వివరాలు అడగరని గుర్తుంచుకోవాలి.అనుమానాస్పద యాప్‌లు డౌన్‌లోడ్ చేయవద్దు.తెలియని యాప్‌లు ఇన్‌స్టాల్ చేయడం వల్ల మొబైల్‌లోని డేటా దొంగిలించే ప్రమాదం ఉంది. ప్రజలు ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ 1930 హెల్ప్‌లైన్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి లేదావెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలి.ప్రజలు అప్రమత్తంగా ఉండి సైబర్ నేరగాళ్ల మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఐసిడిఎస్ పీడి లీలావతి



**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 15:** మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ లీలావతి బండి ఆత్మకూరు లోని పరీక్షా కేంద్రాలను ఆదివారం తనిఖీ చేశారు. ఉల్లాస్ కార్యక్రమం కింద నిరక్షరాశులను సంపూర్ణ అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమంలో పరీక్షలను నిర్వహించారు. బండి ఆత్మకూరు మండలంలో 2770 మందిని ప్రాథమికంగా నిరక్షరాస్యులను గుర్తించారు. మండలంలో 26 కేంద్రాలలో పరీక్షలను నిర్వహించారు. చదువురాని మహిళలకు యువకులకు ఉల్లాస్ కార్యక్రమం ద్వారా అక్షరాస్యులుగా మార్చి సర్టిఫికెట్లను జారీ చేస్తున్నట్లుగా పీడీ లీలావతి తెలిపారు. నిరక్షరాస్యులకు చదువు నేర్పించేందుకుగాను స్వచ్ఛందంగా వలంటీర్లను నియమించి ఉల్లాస్ యాప్ లో నమోదు చేయడం జరిగిందని చెప్పారు. ఈ వాలంటీర్లకు శిక్షణ ఇచ్చి గ్రామ స్థాయిలో ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం గుర్రప్పతోపాటు అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాన్యశ్రీ కాన్షీరామ్ 92 వ జయంతి




**కర్నూలు నంది పత్రిక.....** బహుజనుల ఆరాధ్యులు మాన్యశ్రీ కాన్షీరామ్ 92 వ జయంతి కార్యక్రమాన్ని కర్నూలు నందలి స్థానిక మద్దూరు నగర్ లోని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి మరియు కర్నూలు జిల్లా కార్యదర్శి చిరంజీవమ్మ లు కలిసి మాన్యశ్రీ కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ బహుజనుల కు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం అని ఆ దిశగా బహుజనులు అందరూ ఐక్యమై పోరాడాలని కాన్షీరామ్ సూచించారని ఆమె అన్నారు. మాన్యశ్రీ కాన్షీరామ్ మహిళల పక్షపాతి అని, ఒక మహిళను ముఖ్యమంత్రి ని చేసిన ఘనత మాన్యశ్రీ కాన్షీరామ్ కే దక్కినది అని ఆమె తెలిపారు. నీతికి నిజాయితీకి ఆత్మ గౌరవానికి నిలువెత్తు నిదర్శనమే కాక అంబేద్కర్ ఆశయాలకు వారసులు మాన్యశ్రీ కాన్షీరామ్ అని ఆమె అన్నారు. కాన్షీరామ్ తన జీవిత కాలం అంతా అంబేద్కర్ ఆశయ సాధన కు, సామాజిక మార్పు కోసం నిరంతరం శ్రమించి, జ్యోతిబాపూలే,అంబేద్కర్ పెరియార్, సాహు మహారాజ్, నారాయణ గురు, గాడ్గేబాబా కొమురం భీమ్ వంటి సామాజిక ఉద్యమకారుల జీవితాలను అధ్యయనం చేసి వారి ఆలోచనా విధానాన్ని కొనసాగించిన మహోన్నత వ్యక్తి మాన్యశ్రీ కాన్షీరామ్ అని ఆమె తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో అక్షరాంధ్ర పరీక్షలు

**అక్షరాంధ్ర పరీక్షకు 99.98 శాతం మంది హాజరు**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు, నంది పత్రిక.....**అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా అభ్యాసకులకు నిర్వహిస్తున్న పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.ఆదివారం స్థానిక శ్రీ రాం నగర్ లోని నగర పాలక ప్రాథమిక పాఠశాలలో అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా అభ్యాసకులకు నిర్వహిస్తున్న పరీక్షలో భాగంగా పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తూ అభ్యాసకులు పరీక్షలు బాగా రాస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో ఉన్న 1,62,235 మంది అభ్యాసకులుకు గాను 1,62,204 మంది పరీక్షకు హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. అక్షరాంధ్ర పరీక్షకు 99.98 శాతం మంది హాజరు అయ్యారన్నారు. ఇప్పటికే వారు రాసిన పేపర్లను సరిచేసి, మార్కులు నమోదు చేసి, యాప్‌లో అప్లోడ్ చేయించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, మెప్మా పిడి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రచార విభాగం సంయుక్త కార్యదర్శిగా చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి నియామకం





**పోరుమామిళ్ల,మార్చి 15 (నంది పత్రిక ):**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రచార విభాగం సంయుక్త కార్యదర్శిగా చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి నియమితులైన సందర్భంగా పోరుమామిళ్లలోని పార్టీ కార్యాలయంలో ఘన సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డి సి గోవిందరెడ్డి ని గజమాలలు, శాలువాలతో మర్యాదపూర్వకంగా సత్కరించారు. అనంతరం చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ, తనకు ఈ కీలక బాధ్యత దక్కేందుకు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ప్రోత్సాహం, మార్గదర్శకత్వం ఎంతో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తూ కార్యకర్తలకు దారిదీపంగా నిలుస్తున్న ఆయన నాయకత్వం తమకు ఎల్లప్పుడూ ప్రేరణనిస్తుందని కొనియాడారు.ఇకపై కూడా ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ఆశీస్సులు, మార్గదర్శకత్వంలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి కి, ఎమ్మెల్సీ గోవిందరెడ్డి కి, జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి కి, డాక్టర్ సుధమ్మ కి, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి గార్లకు తనపై ఉంచిన నమ్మకానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా పార్టీ ప్రచార కార్యక్రమాలను మరింత బలంగా ముందుకు తీసుకెళ్తానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ రాజశేఖర్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర మరియు జిల్లా అనుబంధ విభాగాల నాయకులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, రాజీవ్ భాష, చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, కాశినాయన మండల పార్టీ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి, తులసి సురేష్, చిత్తా రాజశేఖర్ రెడ్డి, సిద్ధమూర్తి రాజారెడ్డి, నాగ సుబ్బారెడ్డి,

మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీలు మహబూబ్ పీర, ఇషాక్, ముత్తుజ, గురప్ప, సీనియర్ నాయకులు శ్రీరాములు, ఓబుల్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, మాలకొండయ్య, హరికృష్ణ, పెసల గణేష్, శివ, సుబ్రహ్మణ, రామ లక్ష్మణ్ రెడ్డి, చాపాటి సాయి నారాయణ రెడ్డి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.**



**కర్నూలు నంది పత్రిక.....** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ సామాజిక సేవలో ముందున్నాం: రోటరీ క్లబ్ అధ్యక్షులు పోలే పల్లె సత్యనారాయణ



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 15 నంది పత్రిక** రోటరీ క్లబ్బు సాధారణ సమావేశం ఆదివారం ఉదయం ఆళ్లగడ్డ పట్టణంలోని రోటరీ క్లబ్ సమావేశ మందిరంలో క్లబ్ అధ్యక్షులు పోలే పల్లె సత్యనారాయణఅధ్యక్షతన జరిగింది. ముందుగా రోటరీ క్లబ్ ప్రార్థన తో ప్రారంభమైన సమావేశం, ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ క్లబ్ చేసిన కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు విశ్రాంతి ప్రిన్సిపాల్ శంకర్ రెడ్డి ప్రసంగిస్తూ ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ సామాజిక సేవలో ముందుందని ఇలాగే సేవా కార్యక్రమాలు మున్ముందు కూడా కొనసాగాలని ఆకాంక్షించారు, ఈ సందర్భంగా త్వరలో ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా చంద్రసేనను నియమిస్తున్నట్లు అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి రోటరీ క్లబ్ సీనియర్లు తెలిపారు చంద్రసేనను సభ్యులకు పరిచయం చేశారు, అనంతరం రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎంసీ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్లబ్ ప్రారంభం నాటి నుండి నేటి వరకు రోటరీ క్లబ్ సామాజిక సేవ క్లబ్బువిశిష్టత సేవా దృక్పథం తదితర విషయాలను క్లుప్తంగా వివరించారు. రోటరీ మాజీ అధ్యక్షులు అసిస్టెంట్ గవర్నర్ దేవిశెట్టి హరీష్ బాబు మాట్లాడుతూ సౌత్ ఇండియాలోనే ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ కు మంచి పేరు ఉందని రాబోయే రోజుల్లో కూడా ఇలాగే ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ సామాజిక సేవలో ముందుండి మంచి సేవా కార్యక్రమాలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకోవాలని అందుకు రోటరీ క్లబ్ సభ్యులందరూ తోడ్పాటు అందించాలన్నారు.అనంతరం క్లబ్బు ప్రధాన కార్యదర్శి బైసాని రవి ప్రకాష్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు బ్యాంకు బాలిరెడ్డి ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి శబరిస్ సత్యం మా టీవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## అర్హులైన ప్రతి ఒక్కరూ సొంత ఇంటిని నిర్మించుకోవాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం

**అవుకుమెట్ట ప్రాంతంలో ఇళ్ల స్థలాలను పరిశీలించిన రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**

**బనగానపల్లె మార్చి 15నందిపత్రిక** అర్హులైన ప్రతి ఒక్కరూ సొంత ఇంటిని నిర్మించుకోవాల్లన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని అందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాల్సిన అవసరముందని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసి జనార్దన్ రెడ్డి రెవిన్యూ అధికారులకు సూచించారు. ఆదివారం ఆయన బనగానపల్లె పట్టణం అవుకుమెట్ట ప్రాంతంలో పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ కోసం గుర్తించిన భూములను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇల్లు లేని అర్హులైన నిరుపేదలకు ఇళ్ల పట్టాలు అందిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకునే దిశగా ఇళ్ల పట్టాల పంపిణీ పై ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. గతంలో జాయింట్ కలెక్టర్‌తో కలిసి ఈ ప్రాంతాన్ని పరిశీలించి ఇళ్ల స్థలాల కోసం అనువైన భూములను గుర్తించిన విషయం తెలిసిందే.ఇక్కడ ఎస్సార్ బీసీ భూములు, వెంకటేశ్వరస్వామి ఆలయం మరియు ఇతర దేవాదాయ శాఖకు చెందిన భూములను పేదల ఇళ్ల స్థలాల పంపిణీకి రెవెన్యూ అధికారులు ఇప్పటికే ఎంపిక చేశారు.అయితే ఇందుకు దేవాదాయ శాఖకు ప్రత్యామ్నాయంగా ఇతర భూములను కేటాయించే ప్రక్రియ కూడా కొనసాగుతోందని అన్నారు.ఈ భూముల బదలాయింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ వేగవంతం చేయాలని మంత్రి రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే కాలనీ అభివృద్ధి చేసి దాదాపు 3,500 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు.



## అక్షర ఆంధ్ర పరీక్షా కేంద్రం మరియు బాలికల వసతి గృహాన్ని సందర్శించిన అధికారులు

**ప్యాపిలీ, నంది పత్రిక** ప్యాపిలీ మండలంలో ఆదివారం స్థానిక అధికారులు పర్యటించి, విద్యా మరియు సంక్షేమ కార్యక్రమాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రధానంగా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రాన్ని మరియు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని అధికారులు సందర్శించి పలు సూచనలు చేశారు.

**అక్షర ఆంధ్ర పరీక్షా కేంద్రం సందర్శన** మొదటగా, స్థానిక ఎంపీయూపీ పాఠశాలలో ఏర్పాటు చేసిన 'అక్షర ఆంధ్ర' పరీక్షా కేంద్రాన్ని డిప్యూటీ ఎంపీడీఓ ప్రభాకర్, ఎం.ఎస్.జి.ఓ శివకుమార్ గౌడ్ సందర్శించారు. వయోజన విద్యా పథకంలో భాగంగా అభ్యర్థులు రాస్తున్న పరీక్షా విధానాన్ని వారు పరిశీలించారు. అభ్యాసకులు ఉత్సాహంగా పరీక్షకు హాజరుకావడం పట్ల అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

**బాలికల వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ** అనంతరం ప్యాపిలీ పట్టణంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని డిప్యూటీ ఎంపీడీఓ ప్రభాకర్, ఎస్.జి.ఎస్.డబ్ల్యూ అధికారి శివకుమార్ గౌడ్ సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు వసతి గృహంలోని సౌకర్యాలను పరిశీలించి, విద్యార్థినులతో ముచ్చటించారు.పదో తరగతి విద్యార్థులకు దిశానిర్దేశం: వసతి గృహంలో ఉంటున్న పదో తరగతి విద్యార్థినుల కోసం అధికారులు ప్రత్యేక 'మోటివేషన్ క్లాస్' నిర్వహించారు. పరీక్షల సమయంలో ఒత్తిడిని ఎలా జయించాలి, క్రమశిక్షణతో లక్ష్యాలను ఎలా చేరుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించారు. పదో తరగతి భవిష్యత్తుకు పునాది అని, పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. మెనూ మరియు నాణ్యత పరిశీలన: వసతి గృహంలోని వంటశాలను తనిఖీ చేసిన అధికారులు, విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని, వంటశాల పరిసరాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని వార్డెన్‌కు మరియు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, విద్యార్థినుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల ఉపాధ్యాయులు, వసతి గృహ సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.



# శ్రీశైలం దేవస్థానంలోఉగాది బ్రహ్మోత్సవాలకు సుమారు 1800 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు...







ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు...

కమాండ్ కంట్రోల్ ద్వారా పరిస్థితిని పర్యవేక్షించాలి...

భక్తులకు అసౌకర్యం కలగకుండా విధులు నిర్వహించాలి....

భక్తులు సంయమనం పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలి....

జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్

**శ్రీశైలం మార్చి 15(నంది పత్రిక)** నంద్యాల జిల్లాలో శ్రీశైల క్షేత్రం నందు సోమవారం నుండి ఉగాది బ్రహ్మోత్సవాలు జరగనున్న సందర్భంగా బందోబస్తు నిమిత్తం వచ్చిన సెక్టర్ అధికారులతో( సబ్ ఇన్స్పెక్టర్ స్థాయి నుండి డీఎస్పీ స్థాయి వరకు) సమావేశం ఏర్పాటు చేసి బందోబస్తులో చేయవలసిన విధులపై నంద్యాల లిజిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఖూా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బందోబస్తుకు వచ్చిన సిబ్బందిని ఎనిమిది సెక్టార్లుగా విభజించడం జరిగిందని,ప్రతి సెక్టార్ కు ఒక ఉన్నతాధికారిని నియమించి నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. శ్రీశైలం నందు ట్రాఫిక్ సమస్యను అధిగమించుటకు మొబైల్ వాహనాలను ఏర్పాటు చేయడంతో పాటు నిరంతరం 24/7 శ్రీశైలం క్షేత్రం చుట్టూ తిరుగుతూ ట్రాఫిక్ క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకోవడం జరిగింది. శ్రీశైల క్షేత్రం నందు వాహనాలు, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలను గుర్తించి ట్రాఫిక్ పాయింట్లను ఏర్పాటు చేయడంతో పాటు సరిపడా సిబ్బందిని నియమించడం జరిగింది. వివిధ రాష్ట్రాల నుంచి శ్రీశైల క్షేత్రానికి వచ్చే భక్తులు వారి వాహనాలను ఇతరులకు ఇబ్బంది కలిగేలా రోడ్డుపైన పార్కింగ్ చెయ్యరాదు. పోలీసుల సూచనల మేరకు రింగురోడ్డు వెనకాల గల మరియు ౼జ బస్టాండ్ వెనక పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేసుకోవాలి. కంట్రోల్ రూమ్ ద్వారా భక్తుల రద్దీని మరియు వాహనాల రద్దీని నిరంతరం పర్యవేక్షణ చేస్తూ క్రమబద్ధీకరించేలా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో దర్శనాలు చేసుకునేలా విధులు నిర్వహించాలని అధికారులకు మార్గ నిర్దేశం చేయడం జరిగింది.

క్యూలైన్ కంపార్ట్మెంట్లోని భక్తులు సంయమనం పాటిస్తూ పోలీసు వారి సూచనలను అనుసరించి సురక్షితంగా దైవదర్శనం చేసుకోవాలి.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ చీ. యుగంధర్ బాబు గారు, ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ గారు,బందోబస్తుకు వచ్చిన అధికారులు పాల్గొన్నారు.

## నేటి (ఈ నెల 16 వ తేదీ ) నుండి ఈ నెల 25 వ తేదీ వరకు "రైతన్నా మీకోసం వారోత్సవాలు"

### జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో కార్యక్రమ నిర్వహణ

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి..



**వై ఎస్ ఆర్ కడప బ్యూరో చీఫ్,మార్చి15: నంది పత్రిక** నేటి (ఈ నెల 16 వ తేదీ ) నుండి ఈ నెల 25 వ తేదీ వరకు రైతన్నా మీకోసం వారోత్సవాలు నిర్వాహన జిల్లా వ్యాప్తంగా అన్ని రైతు సేవా కేంద్రాలలో జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి, రైతుల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి 'రైతన్న మీకోసం' (=వ్ష్రుఅఖు వీవవనిశీఖిఎ) కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఈ కార్యక్రమం ద్వారా ఖరీఫ్ సీజన్ లో సాగు పద్ధతుల పై అవగాహన ,పంటల ప్రణాళిక,ఆధునిక సాంకేతికత, మరియు రైతులకు అవసరమైన సూచనలపై అవగాహన కల్పిస్తారు. వ్యవసాయ అభివృద్ధికి ఊతం ఇచ్చే పంచ సూత్రాలతోపాటు ఎల్నినో నేపథ్యంలో ప్రాంతాల వారిగా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సూచనలను ఇవ్వనున్నారని,ఈ కార్య క్రమంలో నేల, నీరు ను సంరక్షించే వివిధ ప్రకృతి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహనా కల్పిస్తారన్నారు. వ్యవసాయ రంగం పై గల్ఫ్ యుద్ధ ప్రభావం, ఎల్నినో ఏర్పడ నున్న నేపథ్యంలో ప్రతికూల అంశాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు రైతులను అప్రమత్తం చేయడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచ సూత్రాలైన నీటి భద్రత, డిమాండ్ ఆదారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెస్సింగ్, ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని, కావున రైతు సోదరులు ఈ కార్యక్రమమ ను సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటన లో తెలిపారు.

## మార్చి 16న జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 15నంది పత్రిక** మార్చి 16 సోమవారం జిల్లా కలెక్టరేట్ తో పాటు డివిజన్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ( పి జి ఆర్ ఎస్)" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహించినట్లు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను వీవవనిశీఖిఎ. ఖజూ.స్త్రశీజ.ఱఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు కూడా నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలంటే 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

## ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ సామాజిక సేవలో ముందున్నాం: రోటరీ క్లబ్ అధ్యక్షులు పోలే పల్లె సత్యనారాయణ



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 15 నంది పత్రిక** రోటరీ క్లబ్బు సాధారణ సమావేశం ఆదివారం ఉదయం ఆళ్లగడ్డ పట్టణంలోని రోటరీ క్లబ్ సమావేశ మందిరంలో క్లబ్ అధ్యక్షులు పోలే పల్లె సత్యనారాయణఅధ్యక్షతన జరిగింది. ముందుగా రోటరీ క్లబ్ ప్రార్థన తో ప్రారంభమైన సమావేశం, ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ క్లబ్ చేసిన కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు విశ్రాంతి ప్రిన్సిపాల్ శంకర్ రెడ్డి ప్రసంగిస్తూ ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ సామాజిక సేవలో ముందుందని ఇలాగే సేవా కార్యక్రమాలు మున్ముందు కూడా కొనసాగాలని ఆకాంక్షించారు, ఈ సందర్భంగా త్వరలో ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా చంద్రసేనను నియమిస్తున్నట్లు అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి రోటరీ క్లబ్ సీనియర్లు తెలిపారు చంద్రసేనను సభ్యులకు పరిచయం చేశారు, అనంతరం రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎంసీ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్లబ్ ప్రారంభం నాటి నుండి నేటి వరకు రోటరీ క్లబ్ సామాజిక సేవ క్లబ్బువిశిష్టత సేవా దృక్పథం తదితర విషయాలను క్లుప్తంగా వివరించారు. రోటరీ మాజీ అధ్యక్షులు అసిస్టెంట్ గవర్నర్ దేవిశెట్టి హరీష్ బాబు మాట్లాడుతూ సౌత్ ఇండియాలోనే ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ కు మంచి పేరు ఉందని రాబోయే రోజుల్లో కూడా ఇలాగే ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ సామాజిక సేవలో ముందుండి మంచి సేవా కార్యక్రమాలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకోవాలని అందుకు రోటరీ క్లబ్ సభ్యులందరూ తోడ్పాటు అందించాలన్నారు.అనంతరం క్లబ్బు ప్రధాన కార్యదర్శి బైసాని రవి ప్రకాష్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు బ్యాంకు బాలిరెడ్డి ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి శబరిస్ సత్యం మా టీవీ ప్రసాద్ పాల్గొన్నారు.

## రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 15 నంది పత్రిక** జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా గాలికుంటు వ్యాధి నివారణ టీకా ప్రచార గోడపత్రికను పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మార్చి 15 నుండి ఏప్రిల్ 15 వరకు ఒక నెల రోజులపాటు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. పశువులలో తీవ్రంగా వ్యాపించే గాలికుంటు వ్యాధి ఒక ప్రమాదకరమైన అంటువ్యాధి అని, ఈ వ్యాధి ముఖ్యంగా గేదెలు, ఆవులు, ఎద్దులు మరియు ఇతర కరువు పశువులలో కనిపిస్తుందని చెప్పారు. ఈ వ్యాధి వల్ల చిన్న దూడలలో మరణాలు సంభవించే అవకాశం ఉందని, అలాగే పెద్ద పశువులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోతుందని తెలిపారు. ఈ వ్యాధి వైరస్ ద్వారా వ్యాపిస్తుందని, గాలిలో కూడా సుమారు 30 కిలోమీటర్ల వరకు వ్యాపించే సామర్థ్యం ఈ వైరస్కు ఉందని చెప్పారు. దీనివల్ల పశు సంవర్ధక శాఖ ఈ వ్యాధి నివారణకు ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి సంవత్సరం రెండు సార్లు పశువులకు టీకాలు వేయడం జరుగుతుందని, ఈ టీకాలు వేయడం ద్వారా పశువులను గాలికుంటు వ్యాధి నుండి రక్షించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పశువులలో కనీసం 90 శాతం పశువులకు టీకాలు వేయడం లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. మూడు నెలల పైబడిన దూడలకు కూడా ఈ టీకాలు వేయడానికి ఏర్పాట్లు చేశామని, అన్ని పశువుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రతి డోస్ టీకా ధర సుమారు రూ.20 కాగా, జిల్లాలో మొత్తం సుమారు 1,70,000 పశువులకు టీకాలు వేయడానికి లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. కావున రైతులు తమ గ్రామాలకు వచ్చే పశుసంవర్ధక శాఖ సిబ్బందికి సహకరించి, తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఆర్.కోటిలింగరాజు, సహాయ సంచాలకులు డాక్టర్ పి.జయకర్ జాన్సన్, డాక్టర్ హేమ, డా.బార్గవిసత్య, జూనియర్ వీటీ అధికారి హరిప్రసాద్ పాల్గొన్నారు.



## రక్తదానం ప్రాణదానంతో సమానం... విశ్రాంత ప్రధానోపాధ్యాయులు



**బనగానపల్లె మార్చి 15 నందిపత్రిక** రక్తదానం ప్రాణదా నంతో సమానమని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ అన్నారు.ఆదివారం కొలిమిగుండ్ల పట్టణంలోని లలిత సుందరేశ్వర స్వామి దేవాలయంలో హెల్పింగ్ హాండ్స్ కొలిమిగుండ్ల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని అయన ప్రారంభించారు.ఈ సందర్భంగా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని రక్తదానం చేయడానికి యువకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు అలాగే యువకులు రక్తదానం చేస్తే ప్రాణాలను కాపాడిన వారవుతారని ప్రతి ఒక్కరూ దీనిని గుర్తించాల న్నారు.ఆరోగ్యవంతులు రక్తందానం చేయటంవల్ల నష్టం ఉండదని తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ధ్రువపత్రాలను అందించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి సహకరించిన డాక్టర్ మల్లికార్జున రెడ్డి, ఆలూరు నరసింహ ప్రసాద్ లకు సంస్థ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో హెల్పింగ్ హాండ్స్ సంస్థ సభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి,ఎం.శ్రీరాములు,మహేష్, శ్రీకాంత్ మరియు బనగానపల్లె ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధి షాషావలి,కర్నూలు బ్లడ్ సెంటర్ సిబ్బంది శేఖర్,సుధీర్,రమేష్, రామాంజినేయులు, నాగార్జున పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

### - ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**కొత్తపల్లి - నంది పత్రిక:** పేదల పాలిట వరం ముఖ్యమంత్రి సహాయనిధి అని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు ఆదివారం మండలంలోని వివిధ గ్రామాలలో వైద్య చికిత్స బాధిత కుటుంబాల ఇంటింటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే గిత్త జయసూర్య పంపిణీ చేశారు సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను నాగంపల్లి గ్రామంకు చెందిన బడికల చిన్న మస్తాన్ 52,641/-రూ, ఎర్రమఠం గ్రామంకు చెందిన బద్దుల మహేశ్వరయ్య 48,162/- , నందికుంట గ్రామంకు చెందిన కె దీపిక 41,600/- సంబంధించిన చెక్కును అందించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాంద్ర సురేంద్రనాథ్ రెడ్డి , క్లస్టర్ ఇంచార్జ నారపు రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్, హరికృష్ణ రెడ్డి, సత్యాల్ రెడ్డి, చంద్రారెడ్డి,రామిరెడ్డి జహురుల్లా, షఫీవుళ్ళ,మహేష్ వెంకటేష్, పరశురాం, కృష్ణ, షఫీ, జహురుల్లా, తదితరులు పాల్గొన్నారు



## రైతన్న మీకోసం వారోత్సవాలు

**కొత్తపల్లి - నంది పత్రిక :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతన్న మీకోసం వారోత్సవాలు ఈనెల 16,17, 18 మరియు 23,24,25 తేదీలలో నిర్వహించాలని మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం తెలిపారు. ఈ కార్యక్రమం వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో సచివాలయ సిబ్బంది,రైతు సేవ కేంద్రం సిబ్బంది ,గ్రామ రెవెన్యూ అధికారులు, అభ్యుదయ రైతులు, సొసైటీ సభ్యులు, నీటి సంఘ సభ్యులు టీం లాగా ఏర్పడి టీంలో 30 క్లస్టర్లకు ఒక్కో క్లస్టర్ 3 కుటుంబాలను 15 నిమిషాల పాటు సర్వే చేసి రోజుకు 90 కుటుంబాలను పూర్తి చేయడం జరుగుతుందని తెలియజేశారు.ప్రభుత్వ సూత్రాలైన నీటి భద్రత ,డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్ ,ఫుడ్ ప్రాసెసింగ్ ,ప్రభుత్వం నుండి పూర్తి మద్దతు మొదలైన అంశాలను రైతులకి వివరించడం జరుగుతుందన్నారు అలాగే రైతు విశిష్ట సంఖ్య, పంట నమోదు ఈ కేవైసీ, రైతు యాప్ మొదలైనవి రైతులకు వివరిస్తున్నారు ఎల్ నినో కారణంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు గురించి మరియు రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలన్నారు

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం అందించిన మాజీ సర్పంచ్ బజ్జూరి రాఘవులు..

జయ శంకట్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ల పల్లి మండలం పాత ఇస్సిపేట గ్రామనికి చెందిన గూడిపాక అనిల్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకునే స్తోమత లేక మంచానీకె పరిమితమయ్యాడు. ఇదే గ్రామానికి చెందిన బజ్జూరి రాఘవులు మాజీ సర్పంచ్ హనుమకొండలో స్థిరపడ్డాడు తన అనుచరుల ద్వారా విషయం తెలుసుకొని అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించి నేనున్నానంటూ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాఘవులు కుమారులు నరేష్, హరీష్, రాజేష్, ఉప సర్పంచ్ నేర్పాటి శ్రీనివాస్ గ్రామ పెద్దలు జె, సదయ్య వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలకు మంచి వైద్యసేవలతో పాటు ఫ్రీ డెలివరీలకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలి.





**ప్రభుత్వ ఆసుపత్రులలో అందించే వైద్యసేవలుపై ప్రజలకు సంతృప్తిస్థాయి పెరగాలి.**

**ప్రభుత్వ హాస్పటల్ నుండి ఏ ఒక్క ఫిర్యాదు వచ్చినా శాఖాపరమైన చర్యలు తప్పవు.**

**జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు వార్డులను ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**

**ఏలూరు, బ్యూరో చీఫ్ మార్చి 15: నంది పత్రిక** స్థానిక జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆస్పత్రిలో ఆదివారం హై-డిపెండెన్సీ యూనిట్, డెలివరీ ఇంటెన్సివ్ కేర్ యూనిట్, గైనకాలజీ వార్డు, పోస్టు ఆపరేటివ్ వార్డు, బాలింతలు వార్డు, తదితర వార్డులను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆకస్మిక తనిఖీలు చేశారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, వారి కుటుంబ సభ్యులతో జిల్లా కలెక్టరు మాట్లాడారు. హాస్పటల్లో వైద్యసేవలు ఏలాగ ఉన్నాయని, డాక్టర్లు, వైద్య సిబ్బంది బాగా చూస్తున్నారా, సమయానికి మందులు ఇస్తున్నారా, టైమ్ ప్రకారం ఆహారం పెడుతున్నారా అని అడగగా మాకు వైద్యసేవలు బాగానే అందుతున్నాయని, మాకు ఏటువంటి ఇబ్బందులు లేవని వారు చెప్పడంతో జిల్లా కలెక్టరు సంతృప్తిని వ్యక్తం చేశారు. డాక్టరు ఎన్టీఆర్ వైద్య సేవ హెల్ప్ డెస్క్ కంప్యూటరు డేటాను పరిశీలించి, వివరాలను జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలకు మంచి వైద్యసేవలతో పాటు ఫ్రీడెలివరీలకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యసేవలుపై ప్రజలకు సంతృప్తి స్థాయి పెరగాలని, వచ్చిన ప్రతి పేషెంటును చిరునవ్వుతో పలకరించి వైద్యసేవలు అందించాలని అన్నారు. ఏ ఒక్క ఫిర్యాదు వచ్చినా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలు ప్రసవాలు పెరిగే విధంగా గైనకాలజిస్టు, వైద్య సిబ్బంది గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర పరిస్థితులలో ఆస్పత్రులకు వచ్చేరోగులకు ఏటువంటి డేటా, వివరాలు కోసం సమయం వృధా చేయకుండా తక్షణమే వైద్యులు వైద్యసహాయం అందించాలని అన్నారు. సాధ్యమైనంత వరకు ప్రభుత్వ ఆసుపత్రుల లో సాధారణ ప్రసవాలు జరిగే విధంగా చూడాలని, సిజేరియన్ల శాతం తగ్గే విధంగా డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఆసుపత్రులకు వచ్చే రోగులుపట్ల మర్యాదగా వ్యవహరించాలని, పరిశుభ్రమైన వాతావరణ ఉండాలని, వార్డులలో బెడ్ షీట్స్ ఎప్పటికప్పుడు మార్చే విధంగా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా కలెక్టరు వెంట ఇంచార్చి ఆర్ యంవో డా.బి.ప్రసాదు రెడ్డి, డా.కె.టి.యల్. హైమావతి, డా.యస్. హర్షవర్ధన్, తహశీల్దారు కె.గాయత్రీదేవి, ఏఎన్ఎంలు, వైద్య సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఒత్తిళ్లకు లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

**- పదోతరగతి విద్యార్థులకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు**



**అమరావతి, బ్యూరో చీఫ్ మార్చి 15 నంది పత్రిక:** రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుండి ప్రారంభమవుతున్న పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు రాష్ట్ర వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, మార్కెటింగ్, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆకాంక్షించారు. బంగారు భవిష్యత్తును నిర్మించుకునే దిశగా ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు విద్యార్థులు మరో కీలక అడుగు వేస్తున్న ఈ సమయంలో లక్ష్యంపైనే దృష్టి పెట్టి శ్రమించాలని మంత్రి సూచించారు. కష్టపడి చదివిన ప్రతిఫలం తప్పక లభిస్తుందని, ధైర్యంగా పరీక్షలకు హాజరై ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సదుపాయం కల్పించడం, అవసరమైన చోట వైద్య బృందాలను కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని మంత్రి కోరారు.ల

## నూతన పెట్రోల్ బంకును ప్రారంభించిన ఎమ్మెల్యే

**- గిత్త జయసూర్య**



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండల పరిధిలోని శివపురం గ్రామ సమీపంలో మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ను రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే గిత్త జయ సూర్య ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ నాణ్యమైన ఇంధనాన్ని వినియోగదారులకు అందించాలన్నారు ప్రతి ఒక్కరు స్వయం ఉపాధితో అన్నారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు మాంద్రా సురేంద్ర నాథ్ రెడ్డి,టీడీపీ క్లస్టర్ ఇంచార్జి నారపు రెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ వెంకటేశ్వరయాదవ్ సొసైటీ చైర్మన్ నాగేశ్వరావు యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ అమర్ నాథ్ యాదవ్ మాజీ కన్వీనర్ జెడ్ వెంకటరెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, టిడిపి నాయకులు రఫీ, జానకిరాముడు , పోత నారాయణ,మల్లారెడ్డి, మోహన్ సర్పంచ్,



# అక్షర ఆంధ్ర అభ్యాసకులు ఫైనల్ పరీక్షల్లో నూటికినూరు శాతం ఉత్తీర్ణత సాధించి ఏపిలో మొదటి స్థానంలో నిలవాలి.



**అక్షర ఆంధ్ర ఫైనల్ పరీక్షలు పారదర్శకంగా, ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి.**

**వయోజన అభ్యాసకులు ఫైనల్ పరీక్షలను పరిశీలించి, అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**

**ఏలూరు, బ్యూరో చీఫ్ మార్చి 15: నంది పత్రిక** స్థానిక 23వ డివిజన్ ఫిరంగులదిబ్బ శ్రీ సాయీశ్వరి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం అక్షర ఆంధ్ర ఫైనల్ పరీక్షలను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ వయోజన అభ్యాసకులకు ఫ్రీ ఫైనల్ పరీక్షలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని, ఈరోజు జిల్లా వ్యాప్తంగా ఫైనల్ పరీక్షలకు 97,200 మంది వయోజన విద్యా అభ్యాసకులు పరీక్షలు వ్రాస్తున్నారని, 588 సెంటర్లు ఏర్పాట్లు చేసి, 2,117 మంది పరీక్షలు నిర్వాహకులను నియమించామని తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో మంచినీరు, వేసవి దృష్ట్యా ఓఆర్ యస్ ప్యాకెట్లను, మౌలిక సదుపాయాలను కలుగజేసి ఒక ఏఎన్ యంను అందుబాటులో ఉంచామని అన్నారు. అక్షర ఆంధ్ర అభ్యాసకులు నూటికినూరు శాతం విజయం సాధించి ఆంధ్రప్రదేశ్ లో మొదటి స్థానం నిలిచి, అందరికీ స్ఫూర్తిని ఇచ్చేలా మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఫైనల్ పరీక్షలు పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందులులేకుండా చూడాలని అన్నారు. పరీక్ష కేంద్రాల్లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశించామని అన్నారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్తు, కూర్చోవడానికి సరిపడా ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే పరీక్షలు నిర్వహణలో నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని అన్నారు. ఫైనల్ పరీక్షలకు హాజరయ్యే అభ్యాసకులు నుండి తప్పనిసరిగా హాజరు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యాశాఖ ఉప సంచాలకులు జి.సి.హెచ్.ప్రభాకర్, మెప్మా పిడి యం.రాజబాబు, తహశీల్దారు కె.గాయత్రీదేవి,పాల్గొన్నారు.



## డోన్‌లో ఘనంగా 'కోట్ల' ఇఫ్తార్ విందు



**నంది పత్రిక -డోన్** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు డోన్ పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో అత్యంత వైభవంగా జరిగింది. కులమతాలకు అతీతంగా, సోదరభావాన్ని చాటుతూ జరిగిన ఈ కార్యక్రమంలో వేలాది మంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

**కోట్ల కుటుంబం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు** సాయంత్రం సూర్యాస్తమయం కాగానే, ముస్లిం సోదరులతో కలిసి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి ఒకే పంక్తిలో కూర్చుని ఉపవాస దీక్షలను విరమించారు.ఈ సందర్భంగా మత పెద్దలు ప్రార్థన నిర్వహించి,దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అల్లాహ్‌ను వేడుకున్నారు.

**రాజకీయాలకు అతీతంగా ప్రేమ పూర్వక విందు** ఈ సందర్భంగా కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. "రంజాన్ పండుగ క్రమశిక్షణకు, త్యాగానికి, దానగుణానికి ప్రతీక. ముస్లిం సోదరులతో కలిసి ఇలా ఇఫ్తార్ విందులో పాల్గొనడం నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తుంది. డోన్ నియోజకవర్గంలో గంగా-జమునా తెహజీబ్ (మత సామరస్యం) వెల్లివిరుస్తుందని, అందరం కలిసి మెలిసి ఉండటమే మన బలం" అని పేర్కొన్నారు. సాయి ఫంక్షన్ హాల్‌లో వచ్చిన అతిథులందరికీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా కోట్ల అనుచరులు, వాలంటీర్లు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ముస్లిం సోదరుల కోసం పండ్లు, ఖర్జూరాలు మరియు ప్రత్యేక భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నరసింహులు, కమిషనర్ ప్రసాద్ గౌడ్, సీఐ ఇంతియాజ్ భాష, అన్వర్ భాష, ఫణి రాజ్, రాఘవేంద్ర గౌడ్, శేషఫణి గౌడ్,రఫీ,జావీద్,ఖధిర్, స్థానిక నేతలు, వివిధ మసీదుల ఇమామ్‌లు, మౌజమ్‌లు మరియు కోట్ల అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కోట్ల కుటుంబం ప్రతి ఏటా ఇలా ముస్లిం సోదరుల పట్ల చూపే ప్రేమాభిమానాలకు, ఈ గొప్ప ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినందుకు ముస్లిం పెద్దలు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా అక్షరాంధ్ర పరీక్షలకు 99.9 శాతం హాజరు.



**పెద్ద ఎత్తున ఉత్సాహంగా ఫైనల్ పరీక్షల్లో పాల్గొన్న అక్షరాంధ్ర అభ్యాసకులు**

**జిల్లాలో మొత్తం 60,865 మంది అభ్యర్థులకు గాను 60,829 మంది పరీక్షలకు హాజరు**


**ఇదే స్ఫూర్తితో జిల్లాను నూరు శాతం అక్షరాస్యత జిల్లాగా రూపుదిద్దేందుకు అధికారులు కృషి చేయాలి**

**భీమవరం బ్యూరో చీఫ్: మార్చి 15, నంది పత్రిక** పశ్చిమ గోదావరి జిల్లాలో అక్షరాంధ్ర ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్మెంట్ టెస్ట్ (ఖీంచీూ) పరీక్షను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. సహజంగా విద్యార్థులు పరీక్షలకు ప్రిపేర్ అయ్యి ఫైనల్ పరీక్షల్లో ఎంతో ఉత్సాహంగా రాయడం సాధారణంగా ప్రతి ఒక్కరు చూసేదే. నేడు అంతకుమించి అన్నట్లుగా అక్షరాంధ్ర అభ్యాసకులు ఫైనల్ పరీక్షల్లో పాల్గొనడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పరీక్షలను జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ పరీక్షలు సజావుగా నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లు, పరీక్ష రాసే వయోజనుల హాజరు, మరియు పరీక్షా నిర్వహణ విధానంపై అధికారులతో కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాలో నిరక్షరాస్యులైన మహిళలు మరియు పురుషులకు ప్రాథమిక చదువు నేర్పించి, వారికి ఈరోజు ఫైనల్ పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకున్నట్లు ఆమె తెలిపారు. జిల్లాలో మొత్తం 60,865 మంది అభ్యర్థులు పరీక్షలకు నమోదు కాగా, వారిలో 60,829 మంది పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 99.9 శాతం హాజరు నమోదైనట్లు వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో గ్రామ స్థాయి సిబ్బంది, వలంటీర్లు, మరియు విద్యా శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేసినట్లు పేర్కొన్నారు. అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా వయోజనులకు ప్రాథమిక చదువు, వ్రాత మరియు గణిత నైపుణ్యాలను అందించి వారిని సాక్షరులుగా తీర్చిదిద్దడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నందుకు జిల్లా స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, వాలంటీర్లు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు.



# పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన గొల్లపల్లి రాజేందర్ గౌడ్





**ములుగు జిల్లా బ్యూరో మార్చి 15( నంది పత్రిక)**ములుగు జిల్లా లో పలు వివాహాది కార్యక్రమాలకు హాజరుకావాలని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో ములుగు నియోజకవర్గ కోఆర్డినేటర్ మరియు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆదివారం ఇంచర్ల గ్రామానికి చెందిన మునినపెల్లి మొండయ్య గౌడ్ కుమారుడు శివకుమార్ గౌడ్ వివాహ రిసెప్షన్ ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్స్‌లో నిర్వహించగా, ఆ కార్యక్రమానికి రాజేందర్ గౌడ్ హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పత్తిపల్లి గ్రామానికి చెందిన మాజీ మహిళా కాంగ్రెస్ ములుగు మండల అధ్యక్షురాలు పల్లె రజిత కుమారుడు సిద్ధార్థ వివాహ రిసెప్షన్‌కు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ, వివాహం జీవితంలో అత్యంత ముఖ్యమైన ఘట్టమని, నూతన దంపతులు ఆనందంగా, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచర్ల మరియు పత్తిపల్లి గ్రామాల సర్పంచులు మునినపెల్లి కుమార్ గౌడ్, ధారావత్ సారయ్య, పత్తిపల్లి ఉప సర్పంచ్ భద్రయ్య, ఇంచర్ల పిఎసిఎస్ మాజీ చైర్మన్ వేముల సమ్మిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోగిల రాంబాబు, బొమ్మకంటి రమేష్ వర్మ, మల్లయ్య, బిక్షపతి, బరిగలోని పల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సామాజిక వర్గ కౌన్సిలర్ లకు సన్మానం



**కేసముద్రం, మార్చి 15(నంది పత్రిక):**కేసముద్రం మున్సిపాలిటీకి ఇటీవల జరిగిన ఎన్నికల్లో కౌన్సిలర్లుగా ఎన్నుకోబడిన వేముల భారతి శ్రీనివాస్ రెడ్డి, రావుల వినయ్ రెడ్డి లను కేసముద్రం విలేజ్ రెడ్డి సంఘం ఆదివారం ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు కేసముద్రం మున్సిపాలిటీలో ఉన్న గ్రామాలను అభివృద్ధి పరచాలని. సొంత వార్డులను కూడా అభివృద్ధి పరచాలని, కుల, మత భేదం లేకుండా అందరికీ అందుబాటులో ఉండి మంచి పేరు సంపాదించుకొని, భవిష్యత్ లో ఉన్నత పదవులు పొందాలని రెడ్డి సంఘ పెద్దలు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు ముదిరెడ్డి రగోతం రెడ్డి, కార్యదర్శి వంటేల ప్రభాకర్ రెడ్డి, పోలెపల్లి చిన్నారెడ్డి, పోలేపల్లి దేవి రెడ్డి, పొదిల వెంకటరెడ్డి, పొదిల నరసింహారెడ్డి, సంకపల్లి నారాయణరెడ్డి, పోలేపల్లి నెహ్రూ రెడ్డి, పాశం పుల్లారెడ్డి, సంపత్ రెడ్డి, కొప్పుల వరుణ్ రెడ్డి, పొదిల ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్షర ఆంధ్ర పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో నూర్జహాన్ బేగం




**, ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 15 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలంలో నల్లగట్ల గోపాలపురం పేరాయపల్లి గ్రామాలలో జరుగుతున్న అక్షరాంధ్ర పరీక్ష కేంద్రాలను ఆళ్లగడ్డ ఎంపీడీవో నూర్జహాన్ బేగం తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా మండలంలో నిరక్షరాసులైన మహిళలు మరియు పురుషులకు ప్రాథమిక చదువు నేర్పించి వారికి ఈరోజు ఫైనల్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా వయోజనులకు ప్రాథమిక చదువు వ్రాత మరియు గణితం నైపుణ్యాలను అందించి వారిని సాక్షరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంఅన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఏపీవో ఏపీఎం సంబంధిత గ్రామాల టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు




## శ్రవణా నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు..





**నంది పత్రిక / చాగలమర్రి న్యూస్** ; నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం మూడురాళ్లపల్లె గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామికి శ్రవణా నక్షత్రం సందర్భంగా పూజారి దుర్భాక అనిల్ కుమార్ శర్మ అర్చకత్వంలో శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారికి దేవస్థానం వారిచే వెంకటేశ్వర స్వామి వ్రతం నిర్వహించారు.అదే విధంగా వ్రతంలో స్వామి అమ్మవార్లకు ఉభయదారులుగా పులి ఓబులరెడ్డి ధర్మపత్ని పులి విజయమ్మ పాల్గొన్నారు .వ్రతంలో పాల్గొన్న వారు వల్లం నాగప్రతాప్ సతీమణి రేణుకాదేవి , విష్ణువర్ధన్ , తన్మయి , కటకం పార్థసారథి సతీమణి పార్వతి కుమారుడు వెంకట లక్ష్మణ్ , అభిలాష్ , వెంకటేష్ , ప్రియ , ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి భక్తి శ్రద్ధలతో తిలకించారు.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పులి చిన్న ఓబుల్ రెడ్డి( రిటైర్డ్ ఇంజనీర్ ) ధర్మపత్ని పులి పద్మావతి , రామేశ్వరెడ్డి , సుదర్శన్ రెడ్డి , మహేశ్వర్ రెడ్డి , అరుణ , గ్రామ ప్రజలు , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.



## నంద్యాల జిల్లాలో అక్షరాంధ్ర ఫ్లనా తుది పరీక్ష విజయవంతంగా నిర్వహణ



**నంద్యాల బ్యూరో, మార్చి15(నంది పత్రిక):-** నంద్యాల జిల్లాలో అక్షరాంధ్ర - ఫ్లనా "ప్రాథమిక చదువు మరియు సంఖ్యా నైపుణ్యాల అంచనా పరీక్ష" (ఫౌండేషనల్ లీటరసీ అండ్ నూమెరేసీ అసెస్మెంట్ ) తుది పరీక్ష ఆదివారం విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 1,00,686 మంది అభ్యసకులను లక్ష్యంగా నిర్ణయించగా, 1,01,081 మంది అభ్యసకులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారని ఆమె పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 1,024 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించామని తెలిపారు. ఈ పరీక్షకు 1,00,993 మంది అభ్యసకులు హాజరుకాగా, 88 మంది గైర్హాజరైనట్లు కలెక్టర్ వెల్లడించారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి జిల్లా, మండల స్థాయి అధికారులు, విద్యాశాఖ సిబ్బంది సమన్వయంతో సమర్థవంతమైన ఏర్పాట్లు చేయడంతో పరీక్ష ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. పరీక్ష నిర్వహణలో సహకరించిన సంబంధిత శాఖల అధికారులకు, సిబ్బందికి ఆమె అభినందనలు తెలిపారు.

## మైనార్టీ సోదరులకు రంజన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్.



**నంద్యాల బ్యూరో, మార్చి15(నంది పత్రిక):-** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం రంజాన్ పండుగ ఇఫ్తార్ విందులో భాగంగా నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా,ఏ.ఎస్.పి,మందా జావళి,ఆర్డీఓ విశ్వనాథ్,మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న,తహశీల్దార్ పత్తి శ్రీనివాసులు,డీఈఓ జనార్ధన్ రెడ్డి లు పాల్గొన్నారు.జిల్లా మైనార్టీ అక్షేమా శాఖ అధికారిని సబిహ పర్వీన్ ఆధ్వర్యంలో జరిగినా ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు,టీడీపీ జిల్లా ప్రధాన కార్య దర్శి ఎం.ఎం.డి.ఫిరోజ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల ప్రశాంతతకు మారు పేరని ముస్లిం లు రంజన్ పండుగలో ఉపవాసాలు ఉండి రోజులు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు.అన్ని కులమతాల పండుగలు జరుపుకోవడం,అన్ని కుల మతాల ఆచారాలు గౌరవించడం గొప్ప విషయం అన్నారు.మయనీర్ ఖలీల్,ఇంతియాజ్ అహ్మద్,డాక్టర్ బాబన్,ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.



## 25 ఏళ్ల తర్వాత... బెంగాల్‌లో కేవలం రెండు విడతల్లోనే ఎన్నికలు

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో పాతికేళ్ల తర్వాత కీలక మార్పు చోటుచేసుకుంది. 2026లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను కేవలం రెండు దశల్లోనే నిర్వహించనున్నట్లు భారత ఎన్నికల సంఘం ఆదివారం ప్రకటించింది. గత 25 ఏళ్లలో ఇంత తక్కువ దశల్లో బెంగాల్ ఎన్నికలు జరగడం ఇదే ప్రథమం. చివరిసారిగా 2001లో రాష్ట్రంలో ఒకే దశలో పోలింగ్ జరిగింది. ఆ తర్వాత జరిగిన ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లోనూ దశల సంఖ్య పెరుగుతూ వచ్చింది. 2006లో ఐదు, 2011లో ఆరు, 2016లో ఏడు, 2021లో ఎనిమిది దశల్లో పోలింగ్ నిర్వహించారు.

## ఉప్పరపల్లిలో బిటి రోడ్డు పనులు ప్రారంభం.



**కేసముద్రం, మార్చి 15(నంది పత్రిక):**మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో రూ. 1.35 కోట్ల పంచాయతీ రాజ్ నిధులతో నిర్మించే బిటీ రోడ్డు పనులను ఆదివారం గ్రామ సర్పంచ్ వేల్పుల సునీత కుమారస్వామి, గ్రామ నాయకులతో కలిసి ప్రారంభించారు. గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నుండి వెంకటగిరి రోడ్డు వరకు సుమారు 2 కిలోమీటర్లు వరకు నిర్మించనున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్న పంచాయతీరాజ్ మంత్రి సీతక్క





మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని రాంపల్లి దాయరలో నెలకొని ఉన్నహేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్న స్వయంభు వెంకులోని గుట్ట మహిమాన్విత హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి సీతక్క గారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు ఆలయ పూజారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రత్యేక పూజలలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని మంత్రివర్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా పూజారులు మరియు ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి గారు హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చరిత్రను ప్రాశస్త్యం తెలియజేశారు. హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి పూజలు మంత్రి సీతక్క తో పాటు ములుగు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పైడాకుల అశోక్ కుమార్, కాంగ్రెస్ నాయకులు కందాడి అంజిరెడ్డి, వినాయక మినరల్స్ రాజా దేవేందర్, మన్నె నాగఫణీంద్ర, ఆలయ వైస్ చైర్మన్ కామసాని బాల్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ గాడి రాము, ఆలయ బోర్డ్ మెంబర్లు నగేష్, సుధాకర్, పరశురాం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహా ఏర్పాటుకు రూ.5 వేల విరాళం.



**కేసముద్రం, మార్చి 15(నంది పత్రిక):**కేసముద్రం మండలం లోని కాట్రపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు అదే గ్రామానికి చెందిన విద్యావంతుడు, ప్రస్తుతం మరిపెడలో లెక్చరర్ గా పని చేస్తున్న బోడ వీరస్వామి నాయక్ రూ.5వేలను కాట్రపల్లి అంబేద్కర్ యువజన సంఘానికి విరాళంగా అందజేశారు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటులో తనను కూడా భాగస్వామ్యుడిని చేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు. అడిగిన వెంటనే లేదనుకుండా తన వంతు సహాయంగా విగ్రహం ఏర్పాటుకు విరాళం అందించడంపై కాట్రపల్లి అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ యాకాంబ్రం, రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

# నిజాయితీగా ఉండడం మనిషి సహజ లక్షణం





**భారతీయ శక్తిని సత్తా చాటిన శ్రీమూర్తులు.**
**ముగ్గురు మహిళామణులు సమాజంలో విజయం సాధించారు.**
**నంద్యాల,తల్లిదండ్రుల ప్రతిష్ఠను తీసుకొచ్చారు.**
**రిటైర్డ్ జడ్జి శివప్రసాద్**

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 15 (నంది పత్రిక ):** ప్రభుత్వ కార్యాలయాలకు చట్టంపై గౌరవంతోనే వస్తారని, అధికారుల వద్దకు ఆ వ్యక్తి ఎంత కష్టంతో వచ్చాడు అన్న విషయాన్ని తెలుసుకొని తన ధర్మాన్ని నిలబడేందుకు కృషి చేయాలని రిటైర్డ్ జడ్జి శివప్రసాద్ సూచించారు. లక్ష్యసాధనలో తల్లిదండ్రుల కృషి ఎంతో ఉంటుందని, ఆదర్శంగా నిలిచి ఉత్తమమైన సేవలు అందించిన రోజున ఆ తల్లిదండ్రులకు గౌరవం లభిస్తుందని చెప్పారు. ఇటీవల గ్రూపు వన్, యూపీఎస్సీలో విజయం సాధించిన మౌనిక, లలిత లతోపాటు జాతీయ స్థాయిలో ఫెన్సింగ్ క్రీడలో రాణించి పథకాన్ని సాధించిన చిన్మయి శ్రేయలకు నంద్యాల పట్టణంలోని జయంత ఫంక్షన్ హాల్ లో ఆదివారం సన్మాన సభ నిర్వహించారు. సీనియర్ న్యాయవాది వి. రామచంద్రరావు, గోళ్ళ జయకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి సహనం ఎంత అవసరమని, ఎదుటి వారి కష్టం తెలుసుకొని అక్కడి పరిణామాన్ని సరిదిద్దడానికి ఉద్యోగం ఇచ్చారన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. ఉద్యోగం వచ్చిందని, నిజాయితీగా ఉన్నామంటూ పెడసరిగా వ్యవహరించరాదని, కార్యాలయానికి చిరునవ్వుతో వెళ్లి వచ్చిన వారి కష్టాన్ని తెలుసుగలగాలని హితవు పలికారు. భారతదేశం సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని, దేశవన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాలు చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. ప్రపంచంలో అత్యంత పొడవైన, లోతైన నదులు ఏంటని అడిగితే నైలునది, అమెజాన్ నది అని చెబుతుంటారని, కనీసం ఆ నదుల్లో స్నానం చేశామని చెప్పలేని పరిస్థితి అని తెలిపారు. కానీ భారతదేశంలోని పవిత్ర గంగా నదిలో మునక ఎంత పవిత్రమైందని చెప్పారు. కోట్లాదిమంది దేశంలోని గంగా నదిలో స్నానమాచరిస్తున్నారని, ఆ గొప్పదనం భారత దేశానికి చెందుతుందని తెలియజేశారు. మంచినీరు తాగినప్పుడు సుఖంగా ఉంటుందని, ఆ నీటిలో రుచి ఉంటుందని చెప్పారు. కుంభమేళా తర్వాత ఆరు లక్షల మందికి పైగా ఇతర దేశాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడ్డారని తెలిపారు. సక్సెస్ అంటే ఏమిటో స్వామి వివేకానంద సేవలు, ఇన్ఫోసిస్ సంస్థ సేవలను ఉదాహరించారు. ప్రపంచానికి తెలియకుండానే సక్సెస్ అంటే ఏమిటో ప్రపంచానికి చూపించిన మహనీయుడు స్వామి వివేకానందుడు అని ప్రశంసించారు. భారతదేశంలో భూమాతను ఎంతో గౌరవిస్తామని, అమ్మ.. నీ మీద కాలు మోపుతున్నాము తల్లి.. చేయరాని తప్పులు చేస్తున్నాము.. నీవు లేకపోతే నాకు మనుగడే లేదు తల్లి.. నన్ను క్షమించు అంటూ భూమాతకు మొక్కుతామని, ఈ సంస్కృతి ప్రపంచంలోనే కేవలం ఒక్క భారతదేశంలోనే ఉందని తెలియజేశారు. వృత్తిని నిర్వహిస్తున్నామనే భావన ప్రతిక్షణం లో గుర్తుకు రావాలని, ధర్మంపై జాగ్రత్తగా ఉంటూ ధర్మాన్ని నిలబెట్టడం కోసమే జీవించాలన్నారు. 2047వ సంవత్సరానికి ప్రపంచంలోనే భారతదేశం అన్ని రంగాల్లో అత్యున్నత స్థానంలో ఉండాలని, ఆదర్శంగా ఉన్న భారతదేశంలో చూసి వికసిత్ అని వాడుకులకి రావాలని, ఈ స్థానానికి భారతదేశ చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. భారతదేశాన్ని అత్యున్నతమైన సమాజంగా తీర్చిదిద్దడానికి ఈనాడు మహిళలు కంకణం కట్టుకోవాలని, భారతదేశ గౌరవాన్ని కాపాడేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చిన మౌనిక, లలిత, చిన్నారి పబ్బతి చిన్మయి శ్రేయ మాట్లాడుతూ తమ విజయానికి తమ తల్లిదండ్రులు ముందుండి ప్రోత్సహించారని, వారి సహకారంతోనే ఈ విజయాన్ని సాధించగలిగామని తెలిపారు. అనంతరం గ్రూప్ వన్, యూపీఎస్సీ లతోపాటు ఫెన్సింగ్ క్రీడలో విజయాన్ని సాధించి జిల్లాకు వన్నెతెచ్చిన చిన్మయి శ్రేయలకు శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు.

# చాగలమర్రిలో ఆహార భద్రత ప్రమాణాల చట్టం 2026పై అవగాహన........

**నంద్యాల జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారి వెంకటరాముడు**
**ది జనరల్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైసాని మురళీకృష్ణ......**



**నంది పత్రిక / చాగలమర్రి న్యూస్ ;** ఆహార పదార్థాల కల్తీని ఉపేక్షించమని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకటరాముడు పేర్కొన్నారు.ఆదివారం నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణములో హోటల్స్ , రెస్టారెంట్లు , బేకరీలు , స్వీట్ షాప్స్ యాజమానులకు ఆహార భద్రతపై జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంకటరాముడు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వెంకటరాముడు మాట్లాడుతూ వ్యాపారులు ఆహారపదార్థాల తయారీ , నిల్వ , అమ్మకాలలో పరిశుభ్రత పాటించాలన్నారు.ఆహారంలో కల్తీకి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారులు హెచ్చరించారు.టెస్టింగ్ సాల్ట్ , కలర్స్ , నిల్వ ఉంచిన మాంసం , కుళ్ళిన వస్తువులు , కల్తీ నూనెలు , కాలం చెల్లిన వస్తువులను వినియోగించరాదు.ఈ కార్యక్రమంలో చాగలమర్రి మండల ది జనరల్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైసాని మురళీకృష్ణ , మోచర్ల నరసింహ , వ్యాపార యాజమానులు , తదితరులు పాల్గొన్నారు.ల



# మోటార్ సైకిళ్ల చోరీ లో ఇద్దరు నిందితులు అరెస్ట్.

**7 లక్షల విలువ గల 7 ద్విచక్ర వాహనాలు స్వాధీనం...**



**కర్నూలు నంది పత్రిక.....**వెల్దుర్తి మండలం , కలుగొట్ల గ్రామానికి చెందిన కార్తీక్ అనే వ్యక్తి మార్కెట్ యార్డ్ వద్ద తన వ్యక్తిగత పనుల కోసం తనకు చెందిన సుజుకి యాక్సెస్ 125 నెంబర్ ూూ 39 జ 9530 గల మోటార్ సైకిల్ లో కర్నూల్ వచ్చి మార్కెట్ యార్డ్ వద్ద సదరు మోటార్ సైకల్ ని పార్క్ చేసి తన పని చూసుకొని తిరిగి వచ్చేలోగా తన బండి కనిపించలేదని, ఎవరో దొంగతనం చేశారు అని ఇచ్చిన ఫిర్యాదు పై కర్నూల్ 4 వ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడమైనది.అంతే గాక కర్నూల్ పట్టణం వెంకట రమణ కాలనీ కి చెందిన కార్తిక్, స్థానిక ౦=జుచీణూ హీూజనూ లో సేల్స్ బోయ పని చేస్తూ తన ూూ04 జ్గీ 5879 అను నెంబర్ గా రాయల్ ఇంఫీల్డ్ మోటార్ సైకిల్ ని తన షాప్ వద్ద పార్క్ చేసి ఉండగా, ఎవరో దొంగలించుకొని వెళ్లారన్నా ఫిర్యాదు పై మరో కేసు నమోదు చేసుకొని పోలీసు ఉన్నాతాధికారుల ఆదేశాల మేరకు సి ఐ విక్రమ సింహ అధ్యక్షతన ూ× చంద్ర శేఖర్ రెడ్డి, ూ× శరత్ కుమార్ రెడ్డి, సిబ్బంది మురళీధర్, సుబ్బారాయుడు, గోవింద్ లు టీం గా ఏర్పడి అందుబాటులో ఉన్న జజ ౦ం ఫుటేజ్ లను పరిశీలించి, సదరు మోటార్ సైకిళ్లను దొంగతనం చేసినది .కర్నూల్ పట్టణం బాపూజీ నగర్ లో ఉండే మల్లెపోగు చెన్నయ్య మరియు తన బంధువు అయిన మరొక మైనర్ బాలుడు కలిసి దొంగతనం చేశారని నిర్ధారించుకొని, వారి ఇద్దరినీ అదుపులోకి తీసుకొని విచారించారు.సుజుకి ఆక్సిస్ మోటార్ సైకిళ్ళు 6 , ఒక రాయల్ ఎన్ ఫిల్డ్ లను వారి ఇంటి వద్ద దాచి ఉంచగా వాటిని స్వాదీనం చేసుకొని వారి ఇద్దరినీ అరెస్ట్ చేయడం జరిగింది.

# నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్‌లో ఘనంగా 'దావత్-ఏ-ఇఫ్తార్'



**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 15 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్ వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 'దావత్-ఏ-ఇఫ్తార్' (ఇఫ్తార్ విందు) కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ విందులో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు మరియు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , నంద్యాల బిషప్ ప్రసన్న కుమార్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్ , నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్, నంద్యాల డిఎస్పి మంద జావళి , ఎమ్మార్వో శ్రీనివాసులు, డిఎండబ్ల్యూఓ సబిహా పర్వీన్, ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ భాషా సిద్ధికి, నేషనల్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్, దూదేకుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బాబాన్ తదితరులు హాజరయ్యారు. సాయంత్రం ప్రార్థనల అనంతరం అతిథులు మరియు ముస్లిం సోదరులు కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక అని, ఇలాంటి సామూహిక ఇఫ్తార్ విందులు మత సామరస్యాన్ని, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ గారితో పాటు ఇతర ప్రముఖులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రేమకు, త్యాగానికి ప్రతీక అన్నారు . ముస్లిం సోదరుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంతో గౌరవంతో ఉందని, మైనారిటీల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని గుర్తుచేశారు. నంద్యాల నియోజకవర్గ అభివృద్ధిలో ముస్లింల పాత్ర కీలకమని, భవిష్యత్తులో కూడా అందరం ఐక్యమత్యంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, ముస్లిం మైనార్టీ నాయకులు, స్థానిక నాయకులు మరియు పట్టణ ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# బ్రెయిన్ స్ట్రోక్ తో ఏఎస్ఐ యువరాజు మృతి

**పోలీసు లాంచనాలతో అంతక్రియలు**



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 15 నంది పత్రిక** ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ యువరాజ్ బ్రెయిన్ స్ట్రోక్ తో శనివారం మృతి చెందారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందడం జరిగింది. ఈయనకు ముగ్గురు కుమారులు ఇద్దరు కుమార్తెలు సంతానం. ఏఎస్ఐ యువరాజ్ 1987 సంవత్సరం నందు కానిస్టేబుల్ గా ఎంపిక కావడం జరిగింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పత్తికొండ, ఆదోని, శిరివెళ్ల, కొత్తపల్లి, బనగానపల్లి, కొలిమిగుండ్ల, నంద్యాల టౌన్ ,ఆళ్లగడ్డ రూరల్ మొదలగు పోలీస్ స్టేషన్లలో పనిచేశారు. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలతో నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం.జావళి అంత్యక్రియలలో పాల్గొనడంతో పాటు పోలీస్ అధికార లాంచనాలతో ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. ప్రభుత్వం నుండి అంత్యక్రియల నిమిత్తం మరియు ఫ్లాగ్ ఫండ్, విడో ఫండ్ రూపంలో లక్ష రూపాయలను యువరాజ్ భార్యకు అందజేయడం జరిగింది. పోలీసు శాఖ మీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ప్రభుత్వం నుండి రావలసిన అన్ని బెనిఫిట్స్ ను అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె యువరాజ్ కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ టౌన్ సీఐ యుగంధర్ , ఆర్ఎస్ఐ శ్రీనివాసులు, నంద్యాల జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు సామీ నాయక్, సభ్యులు లక్ష్మన్న, కిరణ్, పరమేష్, సుబ్బారాయుడు మరియు సిబ్బంది పాల్గొన్నారు .



# అక్షర ఆంధ్ర పరీక్షలకు భారీగా హాజరైన వయోజనులు



**వెలుగోడు, మార్చి 15 నంది పత్రిక:**వెలుగోడు మండలంలో పొదుపు సంఘాల మహిళలు మరియు ఉపాధి హామీ వేతనదారులకు గత మూడు నెలలుగా అక్షర ఆంధ్ర కార్యక్రమం కింద చదవడం, రాయడం, గణితం వంటి శిక్షణ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం 14 కేంద్రాలలో వయోజనులకు పరీక్షలు నిర్వహించబడతాయి, మొత్తం 2,873 మంది వయోజనులు కేంద్ర పరీక్షలకు హాజరయ్యారు.ఈ పరీక్షలను మండల స్పెషల్ ఆఫీసర్ హీరా నాయక్ , ఏపీఈడీ వెంకటేశ్వర్ రెడ్డి , ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి , అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్‌వైజర్ శ్రీనివాసులు , డిప్యూటీ ఎంపీడీవోలు మురారి , చాంద్ బాషా అలాగే ఏపీవో, ఏపీఎంలు మరియు సంబంధిత సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని పరీక్షల నిర్వహణను సమర్థంగా నిర్వహించారు.



## ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అన్నవరం సమీపంలో పెద్దపులి కలకలం

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో గత 16 రోజులుగా సంచరిస్తున్న పులి, ఇప్పుడు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అన్నవరం సమీపానికి చేరడంతో తీవ్ర కలకలం రేగింది. దీంతో అటవీ, పోలీసు, దేవస్థానం అధికారులు అప్రమత్తమై భక్తులకు, స్థానిక గ్రామస్థులకు హెచ్చరికలు జారీ చేశారు. శంఖవరం, ఊరకొండ ప్రాంతాల నుంచి కత్తిపూడి మార్గం దాటిన పులి, మండపం గ్రామం పొలాల మీదుగా అన్నవరం పంపా రిజర్వాయర్ మార్గంలోకి ప్రవేశించిందని అటవీ అధికారులు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో అన్నవరం, తాళ్లపాలెం, మండపం, బెండపూడి గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. పొలాల్లో పనిచేసే రైతులు వెంటనే ఇళ్లకు తిరిగి రావాలని సూచించారు.అన్నవరం వచ్చే భక్తులు కూడా ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని అధికారులు మైకుల ద్వారా ప్రచారం చేస్తున్నారు. ఘాట్ రోడ్డు, మెట్ల మార్గంలో ఒంటరిగా ప్రయాణించవద్దని, వాహనాలను ఎక్కడా నిలపవద్దని హెచ్చరించారు. రాత్రి సమయాల్లో వసతి గదుల నుంచి బయటకు రావద్దని స్పష్టం చేశారు. పులిని సురక్షితంగా బంధించేందుకు అటవీ శాఖ అధికారులు భారీ ఆపరేషన్ చేపట్టారు. కాకినాడ జిల్లా డీఎఫ్‌వో ఎన్. రామచంద్రరావు నేతృత్వంలో సుమారు 100 మంది సిబ్బంది గాలింపు చర్యల్లో పాల్గొన్నారు. ట్రాకింగ్ బృందాలు, డార్టింగ్ సిబ్బంది పులి కదలికలను నిరంతరం గమనిస్తున్నారని, అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ శ్రీకంఠనాథ రెడ్డి ఆపరేషన్‌ను స్వయంగా పర్యవేక్షిస్తున్నారని అధికారులు తెలిపారు. ప్రస్తుతం పులి సంచారం నేపథ్యంలో ప్రజలు, భక్తులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# ఢిల్లీ వేదికగా డి ఎన్ టి జాతీయ ఫెడరేషన్ ఏర్పాటు సమావేశం.





ఢిల్లీ వేదికగా రెకప్ గంజ్ గురుద్వార్ సమావేశ మందిరంలో దేశ వ్యాప్తంగా ఉన్న రాష్ట్రములలో ఐచీ కులాలు అన్ని కలిసి ఒకే గొడుగుకింద కలిసి పని చేసి తమ హక్కులు సాధించుకునే దిశగా ప్రయత్నం చెసే ఉద్దేశంలో భాగంగా ఢిల్లీలో ఆదివారం జాతీయ ఐచీ కులాల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 15 రాష్ట్రముల నుండి వివిధ ఐచీ కుల సంఘాల నాయకులు హాజరైనారు. ఈ సమావేశంలో దేశ వ్యాప్తంగా ఉన్న ఐచీ కులాల సమస్యలను తీర్చుకొని మన హక్కులు మనం పోరాటం చేసైనా పొందాలని, దేశ వ్యాప్తంగా అన్ని ఐచీ కులాలు కలిసి ఒకే వేదికగా ఐచీ ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయంతో శని, ఆదివారం సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా మాజీ జాతీయ ఐచీ కమిషన్ చైర్మన్ బాలకృష్ణ రేణుకే హాజరు కాగా వివిధ రాష్ట్రముల నుండి వివిధ ఐచీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రముల సమస్యలు స్వయంగా ఒకరి ఒకరు తెలుసుకోని దేశ వ్యాప్తంగా ఉన్న ఐచీ కులాలు ఏకమై రాజ్యాంగ బద్ధమైన హక్కులు, అధికారాలు సాధించే వరకు పోరు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇలా ఒక్కొక్కరుగా కాకుండా దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని కులాలు, అన్ని సంఘాలు కలిసి ఐకమత్యంగా పోరాటం చేసి హక్కులు సాధించుకుందాం అనే ఆలోచన చేసారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా కలిసి పోరాటం చేయుట కోసం ఒక నిబద్ధతగల, సామజిక సేవ, ఉన్నతమైన బావాలు గల నాయకులతో జాతీయ స్థాయి ఐచీ ఫెడరేషన్ ఏర్పాటు చేసి దాని ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న ఐచీ కులాలను ఏకం చేసి హక్కులు, అధికారాలు సాధించు కోవాలనే ఉద్దేశంతో ఆదివారం సమావేశం తీర్మానం చేయడం జరిగిందని నిర్వాహకులు దిగంబర్ రాథోడ్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని ఐచీ కులాలకు 79 ఏండ్ల స్వతంత్ర భారత దేశంలో అన్యాయం జరుగుతూనే ఉంది ఇంకా ఎన్ని ఏండ్లు ఇలాగే నోరుమూసుకొని ఉందామని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా అందరం ఒకటిగా కలిసి పోరాడుదాం మన సమస్యలు పాలక ప్రభుత్వాల దృష్టికి తీసుకవెల్లి రాజ్యాంగ బద్ధమైన అన్ని హక్కులు ఈ ఐచీ కులాల ప్రజలకు అందేలా ఉద్యమం చేద్దామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రముల ప్రతినిధులతో పాటు తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్, శ్రీనివాస్ తిపిరిశెట్టి, రాష్ట్ర ముఖ్య సలహా దారులు కర్నె శివకుమార్, రాష్ట్ర కోశాధికారి సిద్దుల రవీందర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మోహన్ చౌహన్, వీరభద్రియ కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహంకాళి భూపతి బృందం పాల్గొని జాతీయ స్థాయిలో ఐచీ కులాల అభివృద్ధికి మేము సహితం కృషి చేస్తామని తెలిపారు. మవివిధ రాష్ట్రముల ఐచీ కులాల ఉద్యమం నాయకులు పాల్గొన్నారు.





# తిరుమలలో అదుపు తప్పుతున్న ధరలు.



తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తులపై తిరుమలలో కొందరు దుకాణదారులు అధిక ధరలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా టీ దుకాణాల్లో ఒక్క కప్పు టీపై ఒక్క రోజులోనే మూడు రూపాయలు పెంచి భక్తుల నుంచి అదనంగా వసూలు చేస్తున్నట్లు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరలు ఎందుకు పెంచారని ప్రశ్నించిన భక్తులకు "గ్యాస్ ధరలు పెరిగాయి" అంటూ దుకాణదారులు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని భక్తులు చెబుతున్నారు. ఇప్పటికే భారీగా వచ్చే భక్తులు దర్శనం, వసతి, ఆహారం వంటి విషయాల్లో ఇబ్బందులు పడుతుండగా, ఈ విధంగా అధిక ధరలు వసూలు చేయడం వారిని భయభ్రాంతులకు గురిచేస్తోంది. ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులు వచ్చే తిరుమలలో ధరలను నియంత్రించే బాధ్యత కలిగిన తిరుమల తిరుపతి దేవస్థానంలు అధికారులు ఈ విషయంపై ఎందుకు స్పందించడం లేదని భక్తులు ప్రశ్నిస్తున్నారు. దుకాణాల్లో ధరల జాబితాలు సక్రమంగా అమలు అవుతున్నాయా? లేక నియంత్రణ లేకపోవడంతో కొందరు వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. భక్తుల నుంచి అధిక ధరలు వసూలు చేస్తున్న దుకాణదారులపై తక్షణ చర్యలు తీసుకుని, ధరలను నియంత్రించాలని భక్తులు అధికారులను కోరుతున్నారు. తిరుమలలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకుంటారా అన్నది చూడాల్సి ఉంది.

## అమ్మవారి విగ్రహావిష్కరణ కుంభాభిషేకంలో పాల్గొన్న నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

శ్రీ ద్రౌపది దేవి విగ్రహావిష్కరణలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్...

ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికిన ఆలయ నిర్వాహకులు... పుత్తూరు పట్టణం లో వెలిసిన శ్రీ ద్రౌపది దేవి సమేత ధర్మరాజుల స్వామి వారి ఆలయంలో విగ్రహావిష్కరణ కార్యక్రమం సందర్భంగా వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రతిష్టాపన కుంభాభిషేక వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరై ద్రౌపతి అమ్మవారి దేవస్థానం నందు జరిగిన నవగ్రహ కలశ పూజలు హోమాలు నిర్వహించారు. భక్తులకు, పట్టణ ప్రజలకు ప్రసాదం వితరణ చేసిన ఎమ్మెల్యే అనంతరం కుంభాభిషేకంతో ఆలయం ఆధ్యాత్మిక వాతావరణంలో కళకళలాడింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.



# జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు.

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు జిల్లాలో సోమవారం నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా సజావుగా నిర్వహించేందుకు పోలీస్ అధికారులు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులు ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 165 పరీక్షా కేంద్రాలలో ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ తరఫున కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. పరీక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పోలీసు సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే పరీక్షా పత్రాలను కేంద్రాలకు తరలించే సమయంలో మరియు సమాధాన పత్రాలను తిరిగి తీసుకెళ్లే సమయంలో కూడా పోలీసు బందోబస్తు కల్పించనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలులో ఉంటుందని, కేంద్రాల పరిసర ప్రాంతాల్లో



అనవసరంగా వ్యక్తులు గుమిగూడకుండా చర్యలు

తీసుకుంటామని తెలిపారు. అలాగే పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను తాత్కాలికంగా మూసివేయాలని సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాలలో సంబంధిత పోలీసు అధికారుల ఆధ్వర్యంలో అవసరమైన మేరకు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవకతవకలు, మాస్ కాపీయింగ్ లేదా మాల్ ప్రాక్టీస్ జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని, విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు మరియు పరీక్ష విధులు నిర్వహించే సిబ్బంది తప్ప ఇతరులు ఎవరూ ఉండరాదని, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎవరైనా మాస్ కాపీయింగ్ లేదా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడినా లేదా వారికి సహకరించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయేందుకు పోలీసు శాఖ సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు.

# వధూవరులను ఆశీర్వదించిన టిఎన్జీవోస్ నేత రాజ్ కుమార్



సాయి కిరణ్, సాయి కుమారి ల వివాహం వైభవంగా అలియాబాద్, సాహసీర్ గంజ్‌లోని 'న్యూ ప్యాలెస్ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా టిఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ తెలంగాణ సెంట్రల్ ఫోరం అధ్యక్షులు, టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ అసోసియేట్ అధ్యక్షులు కే.ఆర్ రాజ్‌కుమార్ తమ కుటుంబంతో సహా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాజు బాబు, రస్మల్ల, శ్యామల, సత్యజిత్, ముత్యాలు, నాగరాజు, వాసుదేవ రెడ్డి, బాలాజీ గోస్వామి, అల్లం రమేష్, నరసింహ, సత్య, రమేష్, శివ, రమేష్ చందర్, విశాల్, మహేందర్ గౌడ్, రాజు, గిరి, కృష్ణ, శ్రీనివాస్, వేణు, రాకేష్, రమేష్ తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.

# వేం నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వక కలిసిన, ఎంపి మల్లు రవి.

హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్య సభ కు ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి ని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వేం నరేందర్ రెడ్డి. హైదరాబాద్:రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి ఆదివారం రోజు, మాజీ ఎంపీ, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ , వేం నరేందర్ రెడ్డి ని శాలువాతో సత్కరించి, రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైనందుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సమస్యలను రాజ్యసభలో సమర్థవంతంగా ప్రస్తావిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, కాంగ్రెస్ పార్టీ బలోపేతం వంటి అంశాలపై ఇద్దరు నేతలు చర్చించుకున్నారు.





## గచ్చిబౌలిలో ఘనంగా ముగిసిన మహిళల హాకీ వరల్డ్ క్వాలిఫయింగ్ పోటీలు.

:హైదరాబాద్ నగరం మరోసారి అంతర్జాతీయ క్రీడా వేదికగా నిలిచింది. నగరంలోని గచ్చిబౌలి హాకీ స్టేడియం వేదికగా నిర్వహించిన మహిళల హాకీ వరల్డ్ క్వాలిఫయింగ్ పోటీలు క్రీడా ప్రపంచాన్ని ఆకట్టుకుంటూ విజయవంతంగా ముగిశాయి. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ పోటీలు కేవలం క్రీడలకే పరిమితం కాకుండా, తెలంగాణ ఆతిథ్యం, నిర్వహణ సామర్థ్యం, క్రీడల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ప్రపంచానికి చాటి చెప్పాయి. మార్చి 8న జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై పోటీలను ఘనంగా ప్రారంభించారు. వివిధ దేశాల నుంచి వచ్చిన క్రీడాకారులు, అధికారులు, ప్రేక్షకులతో స్టేడియం కిక్కిరిసిపోయి పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ప్రారంభ వేడుకలు తెలంగాణ సంస్కృతి, క్రీడా ఉత్సాహం కలగలిపిన ఒక విశేషమైన క్షణంగా నిలిచాయి.

ప్రపంచ కప్ అర్హత కోసం పోటీ

ఈ క్వాలిఫయింగ్ పోటీలు ప్రపంచ హాకీ క్యాలెండర్‌లో ఎంతో ప్రాముఖ్యత కలిగినవి. ఆగస్టు 14 నుంచి 30 వరకు నేథర్లండ్స్ , బెల్జియం దేశాల్లో జరగబోయే మహిళల హాకీ ప్రపంచ కప్ పోటీలకు అర్హత సాధించేందుకు ఈ మ్యాచ్లు నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో భారత్‌తో పాటు ఆస్ట్రియా , ఇంగ్లాండ్ , ఇటలీ , కొరియా, స్కాట్లాండ్ , ఉరుగ్వే వేల్స్ వంటి దేశాల జట్లు పాల్గొన్నాయి. ప్రతి మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతూ ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ప్రపంచంలోని విభిన్న దేశాల ఆటగాళ్లు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ క్రీడా స్ఫూర్తిని ప్రతిబింబించారు.

## బోర్నపల్లిలో పోచమ్మ బోనాలు ఘనంగా జరిగాయి

హుజురాబాద్ మండలం బోర్నపల్లిలో ఆదివారం పోచమ్మ బోనాల ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామానికి చెందిన మాల కులస్థులు భక్తిశ్రద్ధలతో ఈ వేడుకను నిర్వహించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా తలపై బోనాలు మోసుకుని తరలిరాగా డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపు కొలాహలంగా సాగింది. గ్రామ దేవత పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి తమ కుటుంబాలను చల్లగా చూడాలని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన ఎర్రబెల్లి స్వర్ణ.



తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ ఆదివారం రోజున గాంధీ భవన్ లో మొగిలి సునీత రావు దగ్గరి నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబా పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మంత్రులు, తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ కమలాక్షి రాజన్, మయూరి సింగ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూఒక దేశం లేదా రాష్ట్రం నిజంగా అభివృద్ధి చెందిందా లేదా అన్నది అక్కడి మహిళల స్థితిని బట్టి తెలుస్తుందని చాలా మంది అంటారు.మహిళలు బలంగా ఉంటే సమాజం బలంగా ఉంటుంది. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, విద్యలో ముందుకు వెళితేనే రాష్ట్రం నిజమైన అభివృద్ధి సాధిస్తుంది.ఈ ఆలోచనతోనే నేడు తెలంగాణలో మన ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోంది.అధికారంలోకి వచ్చిన మొదటి రోజే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో మహిళల సంక్షేమానికి ప్రత్యేక స్థానం ఇచ్చారు.మహిళల ఆర్థిక స్వాతంత్ర్యం కోసం ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల లక్షలాది మంది మహిళలు ప్రయాణం మాత్రమే కాకుండా తమ ఆత్మగౌరవాన్ని కూడా పెంచుకుంటున్నారు.పెరిగిన గ్యాస్ ధరల భారాన్ని తగ్గించేందుకు అర్హులైన కుటుంబాలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నారు. అలాగే అర్హులైన మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందించే ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. మన ప్రభుత్వం లక్ష్యం కేవలం సంక్షేమం మాత్రమే కాదు, మహిళలను ఆర్థికంగా బలమైన నాయకులుగా తీర్చిదిద్దడం కూడా.

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలను బలోపేతం చేస్తూ, వచ్చే ఐదేళ్లలో లక్షలాది మంది మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు నిర్వహించే అవకాశాలు, సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు వంటి బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం వారికి కొత్త అవకాశాలను కల్పిస్తోంది. అలాగే వడ్డీ లేని రుణాలను అందిస్తూ మహిళల వ్యాపారాలను ప్రోత్సహిస్తోంది. మహిళల ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమైనది. అందుకే ప్రభుత్వం 'అమ్మ ఆరోగ్యం' కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా 18 ఏళ్లు దాటిన మహిళలకు ఉచితంగా అనేక ఆరోగ్య పరీక్షలు నిర్వహించి,డిజిటల్ హెల్త్ కార్డులు అందిస్తున్నారు. క్యాన్సర్, డయాబెటిస్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించి సరైన చికిత్స అందించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం.విద్య,ఇతర రంగాల్లో కూడా మహిళలకు అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణలో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేస్తూ వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం వల్ల పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా ఉపశమనం కలుగుతోంది.మహిళలు బలంగా ఉన్నప్పుడు కుటుంబం బలంగా ఉంటుంది, కుటుంబం బలంగా ఉన్నప్పుడు సమాజం బలంగా ఉంటుంది. ఈ నమ్మకంతోనే తెలంగాణ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోంది.సోనియా గాంధీ ,ఇచ్చిన హామీ మేరకు మహిళల సంక్షేమం కోసం మన ప్రభుత్వం కట్టుబడి ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రతి మహిళా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ప్రతి మహిళ ఒక శక్తిగా ఎదగాలని కోరుకుంటున్నానని అన్నారు.

# "బాలికల భవిష్యత్తును నిర్మించే టీచర్లకు భద్రత ఎక్కడ...?"



యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః" (ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు) అని మన పురాణాలు చెబుతాయి.ఆధునిక ప్రభుత్వాలు కూడా 'బేటీ బచావో – బేటీ పఢావో' వంటి నినాదాలతో మహిళా సంక్షేమం తమ ప్రాధాన్యత అని చాటుకుంటాయి. కానీ, సమాజంలో అట్టడుగున ఉన్న బాలికలకు విద్యనందిస్తూ, వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల ఉపాధ్యాయనీయుల జీవితాల్లో మాత్రం వెలుగులు నింపడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి.20 ఏళ్లుగా కాంట్రాక్టు ముసుగులో వారిని తక్కువ జీతాలకే పని చేయించుకోవడం ప్రభుత్వాల ద్వంద్వ వైఖరికి నిదర్శనం.

**కెజీబీవీల ఆవిర్భావం – ఆశయాలు:**

వెనుకబడిన ప్రాంతాల్లోని బాలికలు,డ్రాపౌట్లు,అనాథలు మరియు పేద వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో 2004లో కెజీబీవీలు ప్రారంభమయ్యాయి.ఇక్కడ విద్యాబోధన నుండి నిర్వహణ వరకు అంతా మహిళలే చూసుకుంటారు.ఒక రకంగా ఇది మహిళా శక్తికి ప్రతీకగా నిలుస్తున్న వ్యవస్థ.కానీ,ఆ వ్యవస్థను నడుపుతున్న మహిళల జీవితాలకు భద్రత కరువైంది.

**తెలంగాణలో కేజీబీవీలు:** తెలంగాణలో వెనుకబడిన ప్రాంతాల్లోని బాలికల విద్య కోసం ప్రభుత్వం భారీ సంఖ్యలో కేజీబీవీలను నిర్వహిస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం సుమారు 475 కేజీబీవీలు పని చేస్తున్నాయి.వీటిలో 245 పాఠశాలలు 12వ తరగతి వరకు అప్‌గ్రేడ్ చేయబడ్డాయి.సుమారు 1.24 లక్షల మంది బాలికలు ఈ విద్యాలయాల్లో ఆశ్రయం పొందుతూ చదువుకుంటున్నారు.దాదాపు 10,000 నుండి 12,000 మంది మహిళా ఉపాధ్యాయులు ( స్పెషల్ ఆఫీసర్లు, పీజీసీఆర్టీలు, సిఆర్టి లు, పీఈటీలు ) మరియు బోధనేతర సిబ్బంది కాంట్రాక్టు పద్ధతిలో విధులను నిర్వర్తిస్తున్నారు.

**అర్హత ఉన్నా అభద్రతే ఎందుకు?:**

ఈ పాఠశాలల్లో పనిచేస్తున్న వారు కేవలం 'తాత్కాలిక' వ్యక్తులు కాదు. వీరందరూ ప్రభుత్వం నిర్వహించే టెట్ (ఎజు), ఇతర అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి, మెరిట్ ప్రాతిపదికన ఎంపికైన వారే. కేజీబీవీలు రెసిడెన్షియల్ పాఠశాలలు కావడంతో, ఇక్కడి ఉపాధ్యాయులు కేవలం బోధనకే పరిమితం కాకుండా, 24 గంటలు వార్డెన్లుగా, విద్యార్థుల సంరక్షకులుగా బాధ్యతలు మోస్తున్నారు.రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానమైన అర్హతలు, వారికంటే ఎక్కువ పని గంటలు ఉన్నా.. వీరికి ఇచ్చే వేతనం మాత్రం నామమాత్రమే. గత 20 ఏళ్లుగా ఇదే 'కాంట్రాక్టు' ముసుగులో తక్కువ జీతాలకే వెట్టిచాకిరి చేయించుకోవడం అన్యాయం కాదా?

**రెండు దశాబ్దాల వెట్టి చాకిరి:** ఒక ప్రభుత్వ ఉద్యోగికి ఉండాల్సిన అర్హతలన్నీ ఉండి,పారదర్శకమైన ఎంపిక ప్రక్రియ ద్వారా నియమితులైన ఈ ఉపాధ్యాయునీయులు గత 20 ఏళ్లుగా 'కాంట్రాక్టు' అనే తాత్కాలిక పద్ధతిలోనే పనిచేస్తున్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా,ఇంకా చెప్పాలంటే వారికంటే ఎక్కువ సమయం (వసతి గృహ బాధ్యతలు కూడా) కేటాయిస్తున్నా,వీరికి ఇచ్చే వేతనం మాత్రం చాలా తక్కువ.దశాబ్దాల కాలంగా విద్యా వ్యవస్థకు సేవలందిస్తున్న వీరిని రెగ్యులర్ చేసే విషయంలో ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయి.ఇతర శాఖల్లో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించిన సందర్భాలు ఉన్నా, కేవలం మహిళా ఉపాధ్యాయులే ఉన్న ఈ విభాగంపై వివక్ష చూపుతున్నారు ఎందుకో?.సామాజిక అభద్రత,ఆర్థిక ఇబ్బందులు– ఆందోళనలో కుటుంబాలు:నేటి ధరల పెరుగుదల కాలంలో,స్వల్ప వేతనాలతో కుటుంబాన్ని పోషించుకోవడం వీరికి పెను సవాలుగా మారింది.ఈ ఉపాధ్యాయుల్లో చాలామంది ఇప్పుడు 45 నుండి 55 ఏళ్ల వయసులో ఉన్నారు. రేపు పదవీ విరమణ చేస్తే వీరికి పెన్షన్ ఉండదు, గ్రాట్యుటీ ఉండదు, కనీసం చేతిలో చిల్లిగవ్వ ఉండదు. నిరంతరం పని ఒత్తిడిలో ఉంటూ అనారోగ్యానికి గురైతే, ప్రభుత్వ ఉద్యోగులకు ఉండే హెల్త్ కార్డులు వీరికి వర్తించవు. కాంట్రాక్టు ఉద్యోగం కావడంతో బ్యాంకులు వీరికి గృహ రుణాలు లేదా వ్యక్తిగత రుణాలు ఇవ్వడానికి వెనుకాడతాయి.ప్రతి ఏటా కాంట్రాక్టు రిన్యువల్ అవుతుందో లేదో అన్న భయం వారిని మానసిక ఆందోళనకు గురిచేస్తోంది. మహిళా ఉపాధ్యాయులకు కనీస ప్రసూతి సెలవులు, అనారోగ్య సెలవులు పొందడం కూడా అగ్నిపరీక్షగా మారుతోంది.

**ప్రభుత్వాల ద్వంద్వ వైఖరి:** ప్రభుత్వాలు ఒకవైపు 'మహిళా పక్షపాతి' అని చెప్పుకుంటూనే, మరోవైపు వేల సంఖ్యలో ఉన్న కెజీబీవీ మహిళా సిబ్బందిని విస్మరించడం విచారకరం.ఎన్నికల మేనిఫెస్టోలలో " కేజీబీవీ ఉపాధ్యాయులను పర్మినెంట్ చేస్తామని " హామీలు ఇస్తారు.అధికారంలోకి వచ్చాక "బడ్జెట్ లోటు" లేదా "సాంకేతిక కారణాలు" చూపిస్తూ ఫైళ్లను పక్కన పడేస్తారు."సమాన పనికి సమాన వేతనం" ఉండాలని సుప్రీంకోర్టు అనేక సందర్భాల్లో స్పష్టం చేసింది. అయినా, ప్రభుత్వాలు కోర్టు తీర్పులను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నాయి. మహిళా సాధికారత గురించి మాట్లాడే నాయకులు, ఈ పదివేల మంది మహిళా ఉపాధ్యాయుల కన్నీళ్లను ఎందుకు చూడలేకపోతున్నారు?.

**డిమాండ్లు:**

1.కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి శాశ్వత నియామకం చేయాలి.

2.రెగ్యులర్ ప్రభుత్వ టీచర్లతో సమానమైన లేదా సమీప వేతనం ఇవ్వాలి.

3.డీఏ, ఇంక్రిమెంట్లు అమలు వర్తింపజేయాలి.

4.పెన్షన్ / రిటైర్మెంట్ భద్రత కల్పించాలి.

5.ఆరోగ్య మరియు ప్రమాద బీమా కల్పించాలి.

6.సర్వీస్ రూల్స్ స్పష్టత,
బదిలీలు, ప్రమోషన్లు,శిక్షా చర్యలకు స్పష్టమైన నియమాలు ఉండాలి.

7.24ఐ7 రెసిడెన్షియల్ బాధ్యతలను తగ్గించేలా తగిన సిబ్బంది నియామకం చేయాలి.

8.రాత్రి విధులకు భద్రతా ఏర్పాట్లు, ూఉూ౦ కమిటీలు అమలు చేయాలి.

9.ప్రసూతి సెలవులు, మెడికల్ లీవ్, క్యాజువల్ లీవ్ వంటి హక్కులు కల్పించాలి.

10.అనుభవం ఆధారంగా ఉన్నత పదవులకు పదోన్నతులు ఇవ్వాలి.

బాలికా విద్యను ప్రోత్సహించే కెజీబీవీలు సజావుగా సాగాలంటే,అక్కడ పనిచేసే ఉపాధ్యాయునుల మనసు ప్రశాంతంగా ఉండాలి. వారి ఆర్థిక భవిష్యత్తుపై భరోసా ఉన్నప్పుడే వారు మరింత ఉత్సాహంతో విద్యాబోధన చేయగలరు.ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ద్వంద్వ వైఖరిని వీడాలి. 20 ఏళ్లుగా వెలుగులు పంచుతున్న ఈ "అక్షర దీపాలను" కాంట్రాక్టు చీకట్ల నుండి విముక్తం చేసి, వారి సర్వీసును వెంటనే క్రమబద్ధీకరించాలి. అది మాత్రమే నిజమైన మహిళా సాధికారత అవుతుంది.

## రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు (దావత్-ఎ-ఇఫ్తార్) కార్యక్రమంలో పాల్గొన్న, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.



ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు (దావత్-ఎ-ఇఫ్తార్)లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి పాల్గొన్న , టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ అజారుద్దీన్,

**ఎల్బీ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,**రంజాన్ కేవలం పండుగ కాదు.ఆత్మ శుద్ధి చేసుకునే సమయం అని అన్నారు. ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినందుకు సంతోషం గా ఉంది.సోదరభావం తీసుకువచ్చి మత సామరస్యం తో కలిసి మెలిసి ఉండాలి అని అన్నారు.ప్రభుత్వం ముస్లిం లకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది.అజరుద్దీన్ కు మంత్రి పదవి ఇచ్చాం..సీనియర్ నేత షబ్బీర్ అలీ కి ప్రభుత్వ సలహాదారు పదవి ఇచ్చాం అని తెలిపారు.8 మంది మైనారిటీ నేతలకు కార్పొరేషన్ పదవులు ఇచ్చాం.క్రికెటర్ సిరాజ్ కు డీఎస్పీ ఉద్యోగం ఇచ్చాం.బాక్సర్ నిక్కత్ జరీన్ కు 2 కోట్ల రూపాయలు ఇచ్చి ప్రోత్సహించాము అని తెలిపారు.ప్రభుత్వ ప్రతి కార్యక్రమం లో మైనార్టీ కు సింహ భాగం ఇస్తున్నాం.అంతా కలిసి మెలిసి దేశాన్ని ముందుకు తీసుకుపోవాలి. వైఎస్ హయాం లో మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించారు.రిజర్వేషన్ల వల్ల అనేక మంది కి ఉద్యోగాలు వచ్చాయి అని తెలివినారు.ఈ ప్రభుత్వం మీది ,నేను మీ సోదరుడి ని, మీ ఆశీస్సులు ప్రభుత్వానికి కావాలి.మతాల మధ్య చిచ్చు పెట్టడానికి కొందరు ప్రయత్నాలు చేస్తున్నారు.మనం కలిసి మెలసి తెలంగాణ ను ముందుకు తీసుకెళ్లాలి.దేశం లో తెలంగాణ ను అభివృద్ధి లో ముందుకు తీసుకు వెళ్దాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో , రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,మైనార్టీ సెల్ మంత్రి మహమ్మద్ అజరుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంఐఎం పార్టీ ఎంపీ సలావుద్దీన్ ఓవైసీ , కాంగ్రెస్ నాయకులు ఫిరోజ్ ఖాన్ , ముస్లిం మత పెద్దలు, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్లు, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు, అనేకమంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## వాకర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్న చైర్ పర్సన్ సుహాసిని మనోజ్ రావు.



.హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఉన్న వాకర్స్ సమస్యలను పరిష్కరిస్తానని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఆమె వాకర్స్ తో కలిసి మైదానంలో పర్యటించారు. ఈ సందర్భంగా వాకర్స్ సమస్యల గురించి అందరిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... శారీరక ఆరోగ్యం కోసం ప్రతిరోజు వందలాది మంది వాకర్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానముకు వస్తున్నారని, వారికి ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. వాకర్స్ కోసం టాయిలెట్లు త్వరలో నిర్మించడం జరుగుతుందని, వాకింగ్ ట్రాక్ పూర్తి అయ్యేలా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తాళ్లపెల్లి రమేష్, ఇల్లందుల సమ్మయ్య, బొరగాల మొగిలి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొమురవెల్లి హరిప్రసాద్, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు ముషం రాజేందర్, కందాల రమేష్, నాయకులు కోయల్కార్ బాలాజీ, ఉప్పు శ్రీనివాస్ పటేల్, పున్నం చందర్, భీమగోని సురేష్, కేశిరెడ్డి నరసింహా రెడ్డి, మాజీ అధ్యక్షులు గోవర్ధన్, పాక సతీష్, బత్తుల రాజలింగం, వేల్పుల రత్నం, పొడిశెట్టి వెంకట రాజశీ తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పి ఆధ్వర్యంలో ఘనంగా కాన్సీరామ్ 92వ జయంతి.

### కాన్సీరామ్ చిత్రపటానికి నివాళు లర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు మాన్యశ్రీ కాన్షీరామ్ 92వ జయంతిని తిరుపతి లో (చిత్తూరు,తిరుపతి, నెల్లూరు, ప్రకాశం) జోనల్ స్థాయిలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం తిరుపతి అంబేద్కర్ భవనంలో బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు అధ్యక్షుడు కాన్సిరామ్ 92వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు గుర్రప్ప, చీఫ్ జోన్ ఇన్చార్జి జానకి ప్రసాద్, జోన్ ఇంచార్జ్ కే. ప్రభాకర్, సుధాకర్, భాస్కర్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్, మహిళ విభాగం పుష్పాంజలి, రాష్ట్ర కన్వీనర్ లాయర్స్ ఫోరం జయచంద్ర, చిత్తూరు జిల్లా అధ్యక్షులు పి సురేంద్రబాబు,తిరుపతి జిల్లా అధ్యక్షులు కే వెంకటేష్, నెల్లూరు జిల్లా అధ్యక్షులు శ్రీ రామ్,బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు కాన్షీరామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీఎస్పీ జోన్ ఇంచార్జ్ కే ప్రభాకర్ మాట్లాడుతూ బహుజనులను రాజ్యాధికారానికి దగ్గర చేసిన గొప్ప వ్యక్తి మాన్యశ్రీ కాన్సీరామ్ అని పేర్కొన్నారు, రాబోయే ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో బహుజనుల రాజ్యమే అని అన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బహుజన సమాజాన్ని ఏకం చేయడం కోసం కాన్షీరామ్ సైకిల్ యాత్రను చేపట్టాడన్నారు.దేశంలోనే పెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు సార్లు ఒక మహిళను ముఖ్యమంత్రి చేసిన ఘనత కాన్సీరామ్ పోరాటాలే స్ఫూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా, అసెంబ్లీ,మండల,వివిధ స్థాయిలలో పనిచేసిన నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,పెద్ద ఎత్తున పాల్గొని సభను జయప్రదం చేశారు.



## కాన్షిరామ్ జయంతి నిర్వహణ

హుజురాబాద్‌లో బహుజన సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపకులు కాన్షిరామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ నాయకుల ఆధ్వర్యంలో కాన్షిరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "ఓటు మనది రాజ్యాధికారం మనది" అనే నినాదంతో సామాజిక మార్పు కోసం కాన్షిరామ్ కృషి చేశారని కొనియాడారు. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గిరిజన కలం పలుకుతోంది

గిరిజన సంస్కృతిని పరిరక్షిస్తున్నాం అన్న పేరుతో వారికి ప్రత్యేక స్థానం ఆపాదించి వారినీ వారి ప్రాంతాలనూ ప్రత్యేక వార్తా కథనాలుగానూ, పరిశోధక అంశాలుగానూ ఎంచుకున్నాం తప్ప వారి జీవన స్థితిగతుల గురించి, వారిదైన ఆస్తిత్వం, పేదరికం, జీవన పోరాటాల గురించి ఆలోచించే తీరిక మనకు లేదు. నిన్నటిదాకా వారి గోడు వారు వ్యక్తం చేసుకునే అంత అక్షర పరిజ్ఞానం వారికి లేదు, ఉన్న కొద్ది మౌఖిక సాహిత్యమూ తెలుగు జానపద సాహిత్యంలో అంతర్భాగం అయిపోయి గిరిజన సాహిత్యం అనే పలుకే లేకుండా పోయింది. ఇప్పుడిపుడే తమకు అందుబాటులో గల తెలుగు సాహిత్యం సాయంతోనే గిరిజనులు తమ భావవ్యక్తీకరణ చేయడం ఆరంభించారు. గిరిజన యువత మొదట ఆకలి బాధ తీర్చుకోవడానికి ప్రభుత్వ గిరిజన ఆవాస కేంద్రాల్లో చేరి క్రమేణా బడిబాట పట్టి వరి బువ్వ రుచితో పాటు అక్షరాల రుచి మరిగి ఉన్నత చదువులు చదివి ఉద్యోగ ఉపాధి బాట పట్టి తమలోని అక్షర జ్ఞానం సాయంగా సృజనాత్మకత పెంచుకొని రచయితలుగా రూపాంతరం చెందారు. 18వ శతాబ్దం నుండే ఆదిలాబాద్ ప్రాంతంలో ప్రారంభమైన గిరిజన సాహిత్యం అన్ని ప్రాంతాలకు వ్యాపించినా, అదంతా గిరిజనేతరులు రాసిన "సానుభూతి గిరిజన సాహిత్యం" అనే చెప్పాలి. 21వ శతాబ్దం ప్రారంభంలో మొదలైన గిరిజన యువత సాహితీ సృజనతో గిరిజన సాహిత్యం రూపురేఖలు మారిపోయాయి. అచ్చమైన స్వానుభవ ప్రామాణిక గిరిజన సాహిత్యం మొదలైంది. ఎవరి బాధ గురించి వారే చెప్పడంలో ఆ బాధ తీవ్రత పూర్తిగా తెలుస్తాయన్నది, ఒకరి బాధను మరొకరు చెప్పడంలో ఆ తీవ్రత పలచబడుతుంది అన్నది స్వాను భవ గిరిజన సాహితీవేత్తల వాదన. గిరిజన సమాజాన్ని విభజించుకున్నట్టే స్వానుభవ గిరిజన సాహిత్యాన్ని కూడా మైదాన ప్రాంత, అటవీ ప్రాంత గిరిజన సాహిత్యా లుగా విభజించుకోవచ్చు మైదాన ప్రాంత గిరిజన జాతి లంబాడాలకు లిపి లేకపోయినా వారి సాహిత్యం తెలుగు లిపి సాయంతో వెలువడుతూ 'కేంద్ర సాహిత్య పురస్కారం' పొందే స్థాయికి చేరుకుంది. ఈ సామాజిక వర్గ గిరిజనులు విద్యాపరంగా కూడా విశేషమైన కృషి చేస్తూ విశ్వవిద్యాలయ చదువులతో పాటు పరిశోధనలు సైతం చేసి వివిధ శాఖల్లో ఉన్నత, అత్యున్నత, రంగాలలో పదవులు చేపడుతున్నారు. సృజన రంగంలో కూడా విశేషంగా కృషి చేస్తున్నారు. నిజామాబాద్‌కు చెందిన సునావత్ రమేష్ కార్తీక్ నాయక్ తమ లంబాడా కుటుంబాల్లో నిత్యం చూసే సంఘటనలనే కథా వస్తువులుగా చేసుకుని వారి సంస్కృతీ సాంప్రదాయాలను ప్రపంచానికి చెప్పాలనే లక్ష్యంతో గోర్ బంజారా కథలను చక్కని శైలిలో అక్షరీకరించి 'ఢావ్లో' (విషాదగీతం) అనే కథా సంపుటి రాశాడు. 26ఏళ్ల



వయసులోనే 2024 కేంద్ర సాహిత్య యువ పురస్కారాన్ని పొందిన తొలి గిరిజన యువరచయితగా చరిత్రలో నిలిచాడు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆచార్యుడు గోనా నాయక్ తన జీవిత చిత్రాన్ని కావ్యంగా రాసిన 'బతుకు' (2022) దీర్ఘ కవిత తొలి బంజారా గిరిజన దీర్ఘ కవితగా నిలిచింది. వీరు విశ్వవిద్యాలయ స్థాయిలో లంబాడ భాషా వికాసం కోసం విశేషమైన కృషి చేస్తున్నారు. గిరిజన తొలి మహిళా ఉపకులపతిగా, పరిశోధకురాలిగా నిలిచిన ఆచార్య సూర్యాధనుంజయ్ 'నల్లగొండ జిల్లా బంజారా సాహిత్యం జీవన చిత్రణ'పై పరిశోధన చేశారు. 'బంజారా నానీలు', 'కొంగు బంగారం' వంటి రచనలు చేశారు. 'కాక్లా' (2008) బంజారా కథతో ప్రసిద్ధి పొందిన తొలి బంజారా కథకుడు భూక్యా తిరుపతి కూడా కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యుడే. మరికొందరు బంజారా యువత కూడా తమ లంబాడా సాహితీ వికాసం కోసం కృషి చేస్తున్నారు. రాయలసీమకు చెందిన ఎరుకల సామాజిక వర్గ తొలి గిరిజన రచయితగా పలమనేరు బాలాజీ పేరు చెప్పాలి. ఉద్యోగరీత్యా మండల అభివృద్ధి అధికారిగా ఉంటూనే రచయితగా కృషి చేస్తున్నారు. 1991లోనే కథారచనకు శ్రీకారం చుట్టినా, మొదట సాధారణ సామాజిక అంశాల కథలు రాసిన తర్వాత తమ సామాజిక వర్గ నేపథ్య కథలు రాయటం మొదలుపెట్టారు. 2009లో 'గది లోపలి గోడ' అనే తొలి గిరిజన కథ రాశారు, అనంతరం 'ఏకలవ్య కాలనీ' (2024) పేరుతో పూర్తి గిరిజన కథా సంపుటి ప్రచురించారు. నెల్లూరు ప్రాంతానికి చెందిన ఉపన్యాసకుడు వర్ధమాన గిరిజన కథా రచయిత, పరిశోధకుడు పులి చెంచయ్య తమ యానాది గిరిజన జీవితాల వాస్తవ చిత్రాలను కథలుగా వెలువరిస్తున్నారు. సవర గిరిజన నేపథ్యం నుంచి వచ్చిన ఆంగ్ల భాష అధ్యాపకుడు మల్లిపురం జగదీష్ ఉత్తరాంధ్ర గిరిజన జీవితాలను అద్దం పడుతూ అనేక కథలు కవితలు రాసి తొలి సవర గిరిజన కథకునిగా నిలిచారు. ఆయన రాసిన 'అక్షరాల దారిలో' (2000) తొలి గిరిజన కథ కాగా, పిదప 'శిలకోల' (2011), 'గురి' (2018) సంపూర్ణ గిరిజన కథా సంపుటాలు, 'దుర్ల' అనే కవితా సంపుటి రాశారు.

పాల్వంచకు చెందిన కోయ గిరిజన ఉపాధ్యాయని, తొలి గిరిజన మహిళ కథా రచయిత్రి పద్దం అనసూయ తెలుగు భాషపై పట్టు సాధించి చిన్నతనంలో అమ్మమ్మ చెప్పిన కథల ప్రేరణతో, తమ సంస్కృతి సాంప్రదాయాలే వస్తువులుగా కథలు రాస్తూ 'చప్పుడు' (2019) కథా సంపుటి వెలువరించారు. కేవలం కథలు రాయడమే కాక గిరిజన భాషల అనువాద కార్యశాలల్లో, సెమినార్లలో పాల్గొంటూ తమ గిరిజన సంస్కృతి గొంతును వినిపిస్తున్నారు.

మానుకోటకు చెందిన అధ్యాపక గిరిజన కవి పెనుక ప్రభాకర్ అచ్చంగా గిరిజన సంస్కృతి సమాజాల నేపథ్యంలో కవితలు రాసి 'తూతకొమ్ము' (2023) కవితా సంపుటి ప్రచురించి తొలి గిరిజన కవిగా నిలిచారు. వరంగల్ ప్రాంతానికి చెందిన మరో కోయ గిరిజన కవయిత్రి, అధ్యాపకురాలు కుంజా కళ్యాణి "నా భాషలోనే రాస్తాను, నా గొంతులోనే పలుకుతాను" అంటూ 'కంకపొద' (2024) కవితా సంపుటి ప్రచురించి తొలి గిరిజన కవయిత్రి అయ్యారు. వ్యాస ప్రక్రియలో విశేష కృషి చేస్తున్న తొలి కోయ గిరిజన వ్యాస రచయిత గుమ్మడి లక్ష్మీనారాయణ. మహబూబాబాద్ ప్రాంతానికి చెందిన వీరు వృత్తిరీత్యా మండల విద్యాధికారిగా సేవలు అందిస్తూనే... రచయితగా తమ సామాజిక వర్గపు మూలాలను వెతుకుతున్నారు. 'ఇప్పటికీ ఆదివాసులు వెనకడుగే...'

అనే వ్యాసం 1998లో ప్రచురితమైంది మొదలు వందలాది వ్యాసాలు రాశారు. 'ఆదియోధులు అజరామరులు' (2021), 'అనంతయానం' (2024) అనే వ్యాస సంపుటాలు ప్రచురించారు. తాడ్వాయికి చెందిన కోయ గిరిజన సహోదరులు మైపతి సంతోష్, డాక్టర్ మైపతి అరుణ్‌లు తమ జాతికి చెందిన మూలాల గురించి విస్తృత స్థాయిలో పరిశోధనలు,

క్షేత్ర పర్యటనలు చేస్తూ తమ గిరిజన సాహిత్యానికి ప్రామాణికత చేకూర్చే పనిలో నిమగ్నమయ్యారు. వృత్తి రీత్యా ఉపాధ్యాయుడైన సంతోష్ 'నాగ పున్నమి' (2016), 'కోయ భాషా నిఘంటువు' (2018), 'కోయలిపి' (2019), పుస్తకాలు వెలువరించగా, పరిశోధక విద్యార్థి అరుణ్ 'ఆదివాసి జీవన విధ్వంసం' (2018), 'సమ్మక్క సారలమ్మ పూర్వ చరిత్ర' (2020) అనే ప్రామాణిక పుస్తకాలు రాసి మేడారం సమ్మక్క సారక్కల అసలు చరిత్ర ఆధారాలతో అందించే కృషి చేస్తున్నారు.

మొదట్లో గిరిజనేతరులు రాసిన గిరిజన సాహిత్యం నిండా గిరిజనులపై జరిగిన దోపిడీలు అవమానాలు పోరాటలే కనిపిస్తాయి, కానీ గిరిజనులు రాసుకుంటున్న సాహిత్యంలో సంస్కృతులు సాంప్రదాయాలు అవి రక్షించుకోవడంలో వారి ఆవేదనలు కనిపిస్తున్నాయి.

# మానవ విలువల కథా దర్పణం

ఉత్తరాంధ్రలో తొలి తరం కథకులుగా నలుగురిని చెప్పుకోవచ్చు. గురజాడ, చాసో, రావిశాస్త్రి, కాళీపట్నం. ఐతే వీరందరూ భిన్న కాలాలకు చెందినవారు. గురజాడ 1910లో 'దిద్దుబాటు' కథను ప్రచురిస్తే, కాళీపట్నం 'యజ్ఞం' 55ఏళ్ళ తర్వాత వచ్చింది. 1960 దశాబ్ది తర్వాత ఎంతో మంది ఉత్తరాంధ్ర కథకులు వారివారి సృజనాత్మక నైపుణ్యంతో వైవిధ్య భరితమైన ఇతివృత్తాలతో తెలుగు కథా సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. ఆ కోవలోని విలక్షణ కథకులు బెహరా వెంకట సుబ్బారావు. "మేం చదువుకొనే రోజుల్లో ఎన్నో శవాల్ని కోసి చూశాం! అవి ఏ కులానికి చెందినవో తెలీదు. అది మా కనవసరం. అందరి శరీరాలు ఒక్కలాగే ఉంటాయి. స్నానం చేయమని మీరెప్పుడూ దండించలేదు. స్నానం రెండు పూటలా చేస్తాను కాబట్టి. కానీ మీరన్నట్టు వారెవరినో తాకినందుకు కాదు. శవాల్ని ముట్టినందుకూ కాదు! శరీర పరిశుభ్రత కోసం! ఆత్మశుద్ధి లేని ఆచారం ఎందుకు చెప్పండి?" అని ఒక పాత్రచేత ఒక కథలో కథకుడు పలికించిన మాటలు ఆయన వ్యక్తిత్వాన్ని మానవీయ గుణాన్ని ప్రతిబింబిస్తాయి. బెహరా కథల్లో ప్రగతిశీల భావాలను, నాటి సమాజం పోకడలపై ఆయన అవగాహనను, ప్రధానంగా మధ్యతరగతి జీవితాలపై నిశిత పరిశీలనను చూడవచ్చు. ఇటీవల వెలువడిన బెహరా వారి కథా సంపుటి 'మధ్యతరగతి మందహాసం'లో 73 కథలు, 'నిశ్శబ్ద సంగీతం' నవల, 'దారి తప్పకు అనే బాలల కథ చోటు చేసుకున్నాయి. 1935 జూన్ 6 తేదీన తూర్పు గోదావరి జిల్లా పిడపర్తి గ్రామంలో బెహరా విజయలక్ష్మి, సత్యనారాయణ దంపతులకు జన్మించిన సుబ్బారావు తపాలా శాఖలో ఉద్యోగం చేసి హెడ్ పోస్టుమాస్టర్‌గా పదవీ విరమణ చేశారు. 1957 నుంచి మొదలుపెట్టి సుబ్బారావు రాసిన రచనలు ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక, ఆంధ్రజ్యోతి, జ్యోతి, విజయ, స్వాతి, మయూరి, విజయ, నీలిమ, భారతి, యువ, యోజన మొదలైన పత్రికల్లో ప్రచురితమయ్యాయి. వీరి కథలు ఆకాశవాణిలో కూడా ప్రసారమయ్యాయి. ఏ మనిషికైనా ప్రాణం విలువ ఒకటే.

డబ్బులు కోసం ఒక పేదవాడి భార్యకు ఆపరేషన్ చెయ్యలేదు డాక్టర్. అదే డాక్టర్ భార్య ప్రాణాపాయ స్థితిలో ఉంటే రిక్షా లాగి సమయానికి ట్రైన్‌కి అందించాడు ఆ రిక్షా కార్మికుడు. ధనం కన్నా మానవత్వం ఎంత గొప్పదో చెప్పే 'ప్రాణం ఖరీదు' కథ 1986లో భారతిలో వచ్చింది. 'ఇంట గెలుపు' దళిత సమస్యపై రాసిన కథ. అంటరానితనంపై ఒక దళిత యువకుడు కొత్త పద్ధతిలో చేసిన పోరాటం ఒక కోణమైతే, దళితుల్లోనే ఒక జాతి ఇంకో జాతిని తక్కువగా చూసే స్థితి మరో కోణం. ఇవాళ్టి వర్గీకరణ సమస్య మూలాలు ఈ కథలో పరోక్షంగా ప్రస్తావనకు వచ్చాయి. 'విలువలు' శీర్షికన రెండు కథలు వచ్చాయి. మధ్యతరగతి కుటుంబాల్లోని అన్నదమ్ముల అనుబంధాన్ని చిత్రీకరిస్తూ తనకు సాయం చెయ్యని తమ్ముణ్ణి సమయానికి ఆదుకున్న అన్నయ్య కథ ఒకటి అయితే, మరో కథలో "మనిషికి విలువ లేదండి! అతని మాటకే విలువండి" అని టాక్సీ డ్రైవర్ ఓబులేసుతో చెప్పిస్తూ మాటకు కట్టుబడడం ఎవరికైనా జీవితంలో ఒక గొప్ప విలువ అని, ఆ విలువను పాటించడానికి చదువు హోదాలతో పని లేదని మరో 'విలువలు' కథలో కనిపిస్తుంది. 'ఆంతర్యం' కథ మనుషుల స్వభావాల్లోని వైచిత్రిని చూపిస్తుంది. కోడలిపై ప్రేమ, అభిమానం ఉన్నా తన అత్త తనను సాధించేది గనక తానూ కోడల్ని ఏదో అంటూ ఉండాలని అనుకునే అత్తగారి ఆంతర్యం, స్వంత ఊరికి బదిలీ అడిగితే తాను ఇతర రాష్ట్రాల్లోనూ పనిచేశానని తన కష్టాలు చెప్పుకొని కింది ఉద్యోగి అడిగిన బదిలీకి అంగీకరించని అధికారి ఆంతర్యం ఒక్కటే. 'తన దాకా వస్తే' కథ హక్కులు ప్రభుత్వ ఉద్యోగులకే కాదు పని మనుషులకూ ఉంటాయని చెబుతోంది "నేనూ మీలాంటి మడిసినే. ఒంట్లో సుకంగా లేకపోతే అయ్యగారు ఆఫీసు కెళ్తున్నారేటి? సెలవు పెడ్తున్నారు అలాగే నేనూను," అంటుంది పని మనిషి. తనను మానిపిస్తే ఇంకొకరిని రాని వ్వనంటుంది. "కట్నాలు బేరమాడే వాళ్లంటే నాకు నచ్చదు. నాన్నగారూ. అలాంటి వారిని చూస్తే అసహ్యం," అని తెగేసి చెప్పి నిజాయితీ పరుడైన ఆనందారావుకి రెండో భార్యగా

అతడి పిల్లలకు తల్లిగా ఉంటూ తన మాతృత్వాన్ని త్యాగం చేసిన స్త్రీ పాత్రను 'మాతృమూర్తి' కథలో చిత్రించారు. మరణించిన వాడిది ఏ కులం అని చర్చించిన పెద్దలు, బడుగు వర్గాల్లోనూ ఐక్యత లేకుండా తమలో తాము జాతి భేదాలు పాటించే దుస్థితిని చిత్రిస్తూ కొందరు యువకులు గ్రామంలో తీసుకు వచ్చిన సామాజిక విప్లవాన్ని 'నదీనాం సాగరో గతి' కథలో ఆవిష్కరించారు. తన కొడుక్కి యోగ్యతకు మించి సహాయం చేసి ఉద్యోగ ధర్మానికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దని ఒక పేద ఉపాధ్యాయుడు అధికారంలో ఉన్న శిష్యుడికి చెప్పడం 'కర్తవ్యం' కథ. దాంపత్య జీవితానికి సంబంధించిన కథలు, సాధారణ మానవుల్ని కలవరపరిచే సమస్యలపై కథలు... ఏ వస్తువు తీసుకున్నా ఒక నైతిక సందేశం, విలువల ప్రబోధం అంతర్లీనంగా మానవతావాదం ప్రవహిస్తూ బెహరా గారి కథలు ఏ కథకా కథ విశిష్టంగా గోచరిస్తుంది. సిద్ధాంత రాద్ధాంతాలతో నిమిత్తం లేకుండా తన చుట్టూ ఉన్న మనుషుల్ని సరైన కోణంలో అవగాహన చేసుకొని తెలుగుదనం ఉట్టిపడేలా సరళమైన శైలిలో ఆద్యంతం చదివించే కథలు బెహరావారివి.



## టిపిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా పదవి బాధ్యతలు చేపట్టిన, ఎర్రబెల్లి స్వర్ణ.

### ముఖ్యఅతిథిగా టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్.



ఆదివారం రోజుప్రకాశం హాల్ లో టీపీసీసీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గా ఎర్రబెల్లి స్వర్ణ పదవీ బాధ్యతలు స్వీకరణ కార్యక్రమం నిర్వహించినారు. ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , అల్ ఇండియా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబ, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావ్, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఇంచార్జ్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఇంచార్జ్ హార్కర్ వేణు గోపాల్ రావు , ఎంపీ కడియం కావ్య ,కాంగ్రెస్ నాయకులు గుండు సుధారాణి,కోట నీలిమ, నేరెళ్ళ శారద,తదితరులు పాల్గొన్నారు.

టిపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ,ఎర్రబెల్లి స్వర్ణ కి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు. మహిళ కాంగ్రెస్ కార్యకర్తలకు చాలా వరకు డైరక్టర్ పదవులు. ఆరుగురు మహిళలకు డిసిసి పదవులు ఇచ్చాం. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. మహిళా సెంట్రిక్ గా ప్రజా పాలన ప్రభుత్వం అసెంబ్లీ ,పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలు పోటీ చేసే అవకాశం కల్పించాం. 30 ఏళ్ల తర్వాత అల్కా లాంబ గారితో వేదికను పంచుకుంటున్న. మహిళల్ని రాష్ట్రపతి,గవర్నర్లు,స్పీకర్లు,ముఖ్యమంత్రిగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది. రాబోయే ఎన్నికల్లో 51 మంది మహిళా ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ఉండబోతున్నారు.

రాబోయే పదవుల్లో 20 శాతం మహిళలకు చైర్మెన్ పదవులు ఇవ్వాలనే ఆలోచనలో సీఎం రేవంత్ రెడ్డి .బిఆర్ ఎస్ పదేళ్ల హయంలో డ్రగ్స్,గంజాయి, కొకైన్ పెంచి పోషించారు. కేటీఆర్ పై అనుమానాలు ఉన్నాయి. పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో తెలంగాణ ను డ్రగ్స్ మయంగా మార్చారు. సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రుల నేతృత్వంలో డ్రగ్స్ కంట్రోల్. సిగ్గుతో తల దించుకోవాల్సిన కేటీఆర్ ఉల్టా చోర్ మాటలు మాట్లాడుతున్నారు. రాహుల్ గాంధీ ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన. దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి పనులను ఎర్రబెల్లి స్వర్ణ నేతృత్వడంలో ప్రజలకు చేరువ చేయండి. గడప గడప కు అభివ్రుది కార్యక్రమాలను తీసుకెళ్ళండి అని పిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలిపినారు.



## లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్తగా రూ.300 కోట్ల పెట్టుబడులు.

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.

అమెరికాకు చెందిన కేంబ్రిడ్జ్ ఐసోటోప్ ల్యాబొరేటరీస్ (జ×ూ), స్థానిక కెమ్ తత్వ చిరల్ సొల్యూషన్స్ సంయుక్తంగా అధునాతన తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయి. ఈ కంపెనీలు వచ్చే మూడేళ్లలో రూ. 300 కోట్ల పెట్టుబడి పెడతాయని ఐటి, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. హైదరాబాద్ జీనోమ్ వ్యాలీ ఫేజ్4లో ఏర్పాటు కానున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా 250 మందికి ఉద్యోగాలు లభిస్తాయని ఆయన తెలిపారు. ఆదివారం నాడు సచివాలయంలో తనతో సమావేశమైన రెండు కంపెనీల సిఇఓ లు పెట్టుబడులకు అంగీకరించారని ఆయన చెప్పారు. "లైఫ్ సైన్సెస్, స్పెషాలిటీ కెమికల్స్ రంగాల్లో తెలంగాణ ప్రపంచ స్థాయి కేంద్రంగా ఎదుగుతోంది. కేంబ్రిడ్జ్ ఐసోటోప్ ల్యాబొరేటరీస్, కెమ్ తత్వల భాగస్వామ్యం అంతర్జాతీయ కంపెనీలకు రాష్ట్రంపై ఉన్న ప్రగాఢ విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ పెట్టుబడి ద్వారా అధునాతన కెమిస్ట్రీ, మెటీరియల్స్ రంగాల్లో రాష్ట్ర సామర్థ్యం మరింత పెరుగుతుంది. ఈ అత్యాధునిక తయారీ కేంద్రంలో ఐసోటోప్ లేబుల్డ్ కాంపౌండ్స్ ఉత్పత్తి అవుతాయి. ప్రాజెక్టు పూర్తి అయితే దేశం వీటి దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోగలుగుతుంది. ఔషధ పరిశోధనలు, జీవక్రియపై అధ్యయనాలు, రోగనిర్ధారణ పరీక్షలు, ఆధునిక ఎలక్ట్రానిక్స్, ఆర్గానిక్ ఎలక్ట్రో ల్యూమినిసెంట్ మెటీరియల్స్ (గూజుణ), సెమీకండక్టర్ రంగాల్లో ఇవి విస్తృతంగా ఉపయోగపడతాయి. పరిశ్రమకు ఇక్కడ నెలకొని ఉన్న అనుకూల వాతావరణం, నైపుణ్యం కలిగిన శాస్త్రవేత్తలు, అత్యున్నత మౌలిక సదుపాయాలు, మెరుగైన ప్రభుత్వ విధానాల కారణంగా జినోమ్ వ్యాలీలో పెట్టుబడి పెట్టాలని కంపెనీలు నిర్ణయించుకున్నాయి" అని శ్రీధర్ బాబు వివరించారు. కేంబ్రిడ్జ్ ఐసోటోప్ ల్యాబొరేటరీస్‌తో భాగస్వామ్యం ద్వారా తెలంగాణలో ప్రపంచ స్థాయి తయారీ సామర్థ్యాన్ని అభివృద్ధి చేయగలమని కెమ్ తత్వ చిరల్ సొల్యూషన్స్ సీఈఓ డా. విశాల్ రాజ్‌పుత్ తెలిపారు. సమావేశంలోకేంబ్రిడ్జ్ ఐసోటోప్ ల్యాబొరేటరీస్ సీఈఓ క్లిఫ్ కాల్డ్‌వెల్, తెలంగాణా లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్ప తదితరులు పాల్గొన్నారు.



## రైతుల సమస్యలపై నిరవధిక నిరాహార దీక్ష విరమణ.

హుజురాబాద్ రెండు రోజులుగా రైతుల సమస్యలపై నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న ముచ్చ సమ్మిరెడ్డి దీక్షను రైతు సంఘాల జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, ప్రజా సంఘాల జేఏసీ నాయకులు తునికి సమ్మయ్య లు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు ప్రజా సంక్షేమమే లక్ష్యమైతే అన్నదాతల పై అలక్ష్యమేందుకు,చేస్తోందని అన్నదాతలను విస్మరిస్తే మూల్యం చెల్లించక తప్పదని రైతు ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు , సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి తీవ్ర స్థాయిలో హెచ్చరించారు .రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకోవడం తప్ప వారిని ఆదుకోవడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని ధ్వజమెత్తారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెబుతున్న పాలకులు దేశానికి అన్నం పెట్టే రైతన్నకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో అలక్ష్యం చేయడమేందుకని రామారావు ప్రశ్నించారు. రైతుల న్యాయమైన డిమాండ్ల సాధనకు,రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా హుజురాబాద్ బస్టాండ్ సమీపంలోని ప్రధాన హైవేచౌరస్తా అంబేద్కర్ కూడలి వద్ద రైతు ప్రజాసంఘాల సమాఖ్య ఉమ్మడి జిల్లా నాయకుడు ముచ్చా సమ్మిరెడ్డిశనివారం నిరవధిక నిరాహార దీక్షకు కూర్చున్నారు వివిధ జిల్లాల నుంచి హుజురాబాద్ చుట్టుపక్క ప్రాంతాలైన జమ్మికుంట హుజురాబాద్, వీనవంక, ఇళ్ళంతకుంట, శంకరపట్నం, తిమ్మాపూర్, సైదాపూర్, ఎల్కతుర్తి, భీందేవరపల్లి, హాసన్ పర్తి, ధర్మసాగర్, చిగురు మామిడి తదితర మండలాల పరిధిలోని రైతులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా పోలాడి రామారావు మాట్లాడుతూ ముఖ్యంగారైతులకు ,కౌలు రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధుల విడుదల లో ఎందుకు జాప్యం చేస్తోంది అని నిలదీశారు. రైతు భరోసా నిధుల కోసం సమీకరించిన 9 వేల కోట్ల రూపాయల లోంచి 4 వేల రూపాయలను కమిషన్ లకు కక్కుర్తి పడి కాంట్రాక్టర్లకు చెల్లింపులు చేశారని ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు.

పంట పెట్టుబడి సహాయం కోసం ఇవ్వాల్సిన రైతు భరోసా నిధులు ఇప్పటికీ విడుదల చేయలేదని మరో 15 రోజుల్లో అట్టి పంటలు కోతకు వస్తున్నాయని ఇంకెప్పుడు నిధులు విడుదల చేస్తారని రామారావు, వెంకట స్వామి ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభమయ్యే 16 వ తేదీలోగా రైతు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com